THE ANDHRA PATRIKA_MADRAS

కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి ఇతర మార్గాలు: పాకిస్తాన్ ప్రధాని ప్రసంగం

—3 వ పేజీ

ఆంధ్రపత్రిక

318352

కృష్ణారివర్ వాలీఅథారిటీ ఏర్పడాలనిప్లానింగ్ కమిషన్‌కు నందికొండ సభ విజ్ఞప్తి

—2 వ పేజీ

Regd. No. M, 1118 సంపుటం 39 సంచిక 192 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO. మంగళవారం 14-10-1952 వెల 1 అణా. హోల్ 0-1-2.

ఖోస్లాకమిటీ నివేదిక పైఢిల్లీకి మద్రాసు ప్రభుత్వ సమాధానం

ప్లానింగ్ కమిషన్‌తో ముఖ్య మంత్రి చర్చలకు ఇదే ప్రాతిపదిక కాగలదట

మద్రాసు, అక్టోబరు 13. కృష్ణా నదీలోయ ప్రాజెక్టుల సందర్భంలో ఖోస్లాకమిటీ నివేదికపై ఇంజనీర్లను సంప్రదించి మద్రాసు ప్రభుత్వంవారు స్థూలంగా తమ అభిప్రాయాన్ని తయారుచేసి, సమాధానాన్ని ఢిల్లీకి పంపినారనీ, ముఖ్య మంత్రి రాజగోపాలాచారిగారు ఢిల్లీలో ఉన్నప్పుడు ఇది ప్రాతిపదికగా చర్చలు జరుగగలవనీ ఆంధ్రపత్రికప్రతినిధికి తెలుస్తోంది.

మద్రాసు ప్రభుత్వ ముఖ్యమంత్రి చక్రవర్తి రాజగోపాలాచారిగారు ఈ వేళ ఉదయం విమానంలో ఆర్థిక మంత్రుల సమావేశంలో పాల్గొనడానికి ఢిల్లీ వెళ్లారు. ఆర్థికమంత్రి సి. సుబ్రహ్మణ్యం వాణిజ్యపన్నుల మంత్రి బలుసు పట్టాభిరామారావుగారలు నిన్న ఉదయమే ఢిల్లీ వెళ్లారు.

మద్రాసు ముఖ్యమంత్రి రాజగోపాలాచారిగారు ఢిల్లీనుంచి 16 వ తేదీన తిరిగి రావడానికి కార్యక్రమం నిర్ణయించుకున్నా ప్లానింగు కమిషనుతో చర్చలకోసం మరి రెండు రోజులు ఢిల్లీలో ఉండవచ్చునని తెలుస్తోంది. వారు ఢిల్లీలో ఉన్నప్పుడు కృష్ణాలో యనదీ ప్రాజెక్టులగూర్చి ఖోస్లా కమిటీవారు సమర్పించిన నివేదికనుగూర్చి ప్లానింగు కమిషనువారితో చర్చించగలరని మద్రాసు ప్రభుత్వ అధికేత ఒకరు చెప్పారు. పందిరిండెనుగూర్చి రు 80 కోట్లు మాత్రమే అవుతుందనే ఖోస్లా కమిటీ నివేదికను మద్రాసు ప్రభుత్వ ఇంజనీర్లు పరిశీలించివారనీ, దీని కిరు 116 కోట్లువరకు వ్యయం గాగలదని తిరుగు అంచనాలు తయారు చేయబడినవనీ తెలుస్తోంది. ఖోస్లాకమిటీ నివేదికను గూర్చి మద్రాసు ప్రభుత్వంవారు తమ ఇంజనీర్లను సంప్రదించినమీదట స్థూలంగా తమ అభిప్రాయాలను తెలియచేశారనీ, ఇవి ప్రాతిపదికగా ఢిల్లీలో చర్చలు జరుగగలవనీ తెలుస్తోంది.

కృష్ణా పెన్నాయ పూర్తిగాదల్యాపు అయిన ప్రణాళిక అనీ, నందికొండ అసలు మద్రాసుకు సంబంధించి పరిశోధన జరుగనదేనీ, కృష్ణాపెన్నాలు పూనుకుంటే 46 లక్షల ఎకరాలు లీడుగా ఉంటాయనేదిగూడా పరిగాదనీ మద్రాసు ప్రభుత్వం సమాధానంలో ఉన్నటుల తెలుస్తోంది.

అమెరికన్ కమ్యూనిస్ట్ ఉద్యోగులు

—(o)—

సమితి కార్యాలయం నుంచి బర్తరఫ్: ట్రిగ్వీలీ ప్రకటన

న్యూయార్కు, అక్టోబరు 12: ఐక్యరాజ్య సమితి కార్యాలయంలో ఉద్యోగులుగా చేరిన అమెరికన్ కమ్యూనిస్టులందర్నీ వెళ్లగొట్టాలని అమెరికా సెనేట్ సభ్యుడు అలెగ్జాండర్ వైలీ ఇటీవల చేసిన ప్రకటనకు సమితి కార్యదర్శి ట్రిగ్వీలీ తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ, అమెరికా దేశ భద్రత పరిరక్షణ శాసనాలను అనుసరించి కాను కొంతమంది అమెరికన్ ఉద్యోగులను ఇదివరకే బర్తరఫు చేసివున్నామనీ, మరికొంతమంది ఉద్యోగుల కేసులు ప్రస్తుతం పెండింగులో వున్నాయనీ, తెలియజేశారు. ఐక్యరాజ్యసమితిలోని ఏయే అమెరికన్ ఉద్యోగులు ప్రభుత్వానికి తమ రహస్య వ్యాపారాలను గురించిన భోగట్టా తెలియజెయ్యడానికి విరాకరించారో ఆ ఉద్యోగుల జాబితా అందజేయ వలసిందిగా కాను అమెరికా ప్రతినిధి వర్గాన్ని కోరివున్నట్లు గూడా ఆయన తెలియజేశారు.

134 నిమిషాల్లో 109 పరుగులు

గుంటూరు క్రికెట్‌లో జి. ప్రసాద్ ప్రతిభ

గుంటూరు, అక్టోబర్ 12: ఆంధ్ర విశ్వవిద్యాలయ ఇంటర్ కాలేజి ఆటల పోటీలు తొలి 9 వ తేదీన ఇక్కడ ప్రారంభమైనవి. వీటిలో హిందూ కాలేజికీ, ఎ.సి. కాలేజికీ జరిగిన క్రికెట్ పోటీలో హిందు కాలేజి విద్యార్థి, 15 సంవత్సరాల వాడూ అయిన జి. ప్రసాద్ అద్భుత నైపుణ్యం చూపాడు. ఇతడు 134 నిమిషాల్లో 109 పరుగులను చేసి తమ జట్టు విజయానికి తోడ్పడ్డాడు.

ఇంత నైపుణ్యాన్ని జిల్లా కాలేజీలలో ఇంతవరకు ఎవ్వరూ చూపించలేదని చెప్పబడుతున్నది. (స్వ. వి.)

బీహారులో వరిపైరుకు చీడ: విమానాల ద్వారా ప్రతిక్రియలు

న్యూఢిల్లీ, అక్టోబరు 12: మధ్య ప్రదేశము నందలి 5 జిల్లాలలోను, బీహారునందలి 8 జిల్లాలలోను వరిపైరును నాశనం చేస్తున్న క్రిములను సంహరించడానికి భూమి మీదినుంచి, విమానాల మీదినుంచి కార్యకలాపాలు ప్రారంభమైనవి.

ఈ రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు ఆపదను సూచించే జరూరు సందేశాలు పంపగా క్రిమిసంహార పొడిగిని భారత ప్రభుత్వంవారు పంపారు. ఈ క్రిములు పరిపాలను పీల్చి వేస్తవిగింజ యేర్పడదు.

వింధ్య ప్రదేశ్, ఉత్తర ప్రదేశ్‌లో గూడా వరిపైరుకు ఈ పురుగు పట్టుతున్నది. ఈ పురుగుపట్టిన ప్రాంతాల్లో క్రిములను నాశనంచేసే పొడిచల్లడానికి నేడు ఒకదళం గయాకు వెళ్లతున్నది. ఈ క్రిమి నాశక కార్యకలాపాల్లో స్థానిక అధికారులకు తోడ్పడడానికి భారత ప్రభుత్వ క్రిమి సంహార శాస్త్రజ్ఞుడు యిదివరకే అక్కడికి వెళ్లాడు.

ఈ పొడిచల్లే యంత్రాలను రయితులకు చవక ధరలకు అమ్మడానికిగూడా ఒక పథకాన్ని తయారు చేస్తున్నారు.

'చీటికి మాటికి సమ్మెలు, లాకౌట్లు సాగించడం ఎవరికీ క్షేమంకాదు'

కార్మికులకు, యజమానులకు కేంద్రమంత్రి గిరిగారి ఉద్బోధ

బహేరీ, అక్టోబరు 13: సమ్మెలు, లాకౌట్లు ధర్మసమ్మతాలైన పద్ధతులే అయినా, గత్యంతరం లేకపోతేతప్ప, కార్మికులు యజమానులు ఇట్టి పద్ధతులకు దిగరాదని భారత కార్మికమంత్రి శ్రీ వి. వి. గిరి నేడిచ్చట కార్మిక నివేశన అధినివేశాన్ని ప్రారంభిస్తూ వ్యక్తం చేశారు.

కార్మికులకు గృహవసతులు కల్పించడానికి సమవాడ పద్ధతిని అనుసరించి పనిచేయడం యోగ్యమైన పద్ధతి అని, తాను మద్రాసు కార్మిక మంత్రిగా యిట్టి పద్ధతి అనుసరించి హోస్పేటిల్లుల వారిచేత ప్రవేశ పెట్టించిన విధానం ఇప్పుడు చాలా గొప్పగా పని చేస్తున్నదని ఆయన చెప్పారు. ఇటువంటి సమకాల కార్యకలాపాలపరిశ్రమలవారు నిధులను సేకరించాలి. ఈ ప్రక్క పరిశ్రమలద్వారా యీ నిధులకు డబ్బును సమకూర్చుకోవాలి అని ఆయన అన్నారు.

జరిగిన మూడు రోజులుగా లక్నోలో జరిగిన యనుయాయులు, కార్మికుల, ప్రభుత్వాల ప్రతినిధుల సమావేశం ఘటి తాలను గూర్చిన ప్రసక్తిని గూడా కార్మిక మంత్రి ఈ సందర్భంలో తెచ్చారు. ఈ సమాలోచనల ఫలితంగా కార్మిక వివాదాలను పరిష్కరించడానికి ఒక సమిష్టి మంత్రాంగాన్ని ఏర్పాటు చేయడానికి నిర్ణయం కుదిరింది. సమ్మెలు, లాకౌటులు లేకుండా వుండేందుకు వీలైన పద్ధతులను ఈ మంత్రాంగం సమాలోచిస్తుంది అని ఆయన చెప్పారు.

లక్నో త్రైపక్షిక సభలో నిర్బంధ పరిష్కార విధానం పట్టకన్నా, సమిష్టి ప్రయత్న విధానంపట్ల అనురాగం ఎక్కువగా ప్రదర్శితం కావడం ముదావహమని, అసలు ఈ సమిష్టి ప్రయత్న విధానమే కార్మిక వివాదాల పరిష్కారానికి సమర్థము, ధార్మికము అయినమార్గంఅని ఆయన చెప్పారు. నిర్బంధ పరిష్కార పద్ధతిని అనుసరిస్తున్నప్పుడు గాని అన్నివర్గాలు ఒప్పందానికి వచ్చి ఈ తగాదాల పరిష్కారానికి సమష్టి ప్రయత్నం చేయడం అంటూ జరుగుతూ వేచుంది. అయితే ఇట్టి విచ్ఛిక పద్ధతివల్ల ఎన్ని తగాదాలు ఇంతవరకు

(2-వ పేజీ చూడుడు)

ఆంధ్రరాష్ట్రానికి నామినేటెడ్ మంత్రివర్గం

స్వామీ సీతారాం సూచనపై సంజీవరెడ్డిగారి విమర్శ

విజయవాడ, అక్టోబరు 13: ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు నీలం సంజీవరెడ్డిగారు, మా విలేఖరితో సంభాషిస్తూ, స్వామీ సీతారాం సూచనపై ఆంధ్ర రాష్ట్ర నిర్మాణపథకాన్ని గూర్చి యిలా అన్నారు. "కమ్యూనిస్టులు మెజారిటీగా ఉంటారనుకోవడం, అందువలన ఆంధ్రరాష్ట్ర నిర్మాణం వాయిదాపడుతున్న దినుకోవడం అపోహ. ప్రస్తుత శాసనసభ్యులలోగూడా కమ్యూనిస్టులకంటె కాంగ్రెసువారు, వారి ని బలపరిచేవారే ఎక్కువగా మన్నారు. మంత్రి వర్గాన్ని నామినేటుచేయాలని సూచించడం ప్రజాస్వామ్య ధర్మమాత్రాలకు విరుద్ధం. నామినేటు చేయబడిన వారు 'సలహాదార్లు' అవుతారు కాని మంత్రులు ఎలా కాగలరు" అని అన్నారు.

పోలీసుల కనుగప్పి దొంగ పరారీ

ఏలూరు కాల్వలో దూకి అదృశ్యమైన ఉదంతం

విజయవాడ, అక్టోబరు, 12: భాస్కరుని చంచలరావు అను వతనిని రైల్వే స్టేషనులో దొంగతనంచేశాడనే నేరం క్రింద పోలీసులు అరెస్టు చేశారు. మరికొంతమంది నేరస్థులతో పాటు తతెనాన రిమాండులోనుంచేనిమ్ తం స్థానిక మేజస్ట్రీటుగారిబదకు తీసుకొనివస్తుండగా చేతికి కట్టిన కట్టును [సంకెళ్లు వెయ్యకుండా మరొక నేరస్థుని చేతితో గుడ్డతో కట్టబడింది] విప్పుకొని చంచలరావు ఏలూరు కాలువలో దూకాడు. అతనిని పట్టుకొనుటకు ఒక కానిస్టేబులు గూడా నీటిలోదూకాడు. కానిఅతనిని పట్టుకొనలేకపోయారు. అతడు నీటిలో మునిగి కొట్టుకొనిపోయాడో, లేక బయటపడి తప్పించుకొనిపోయాడో తెలియదని పోలీసులు అంటున్నారు. అతనికొరకు వెదుకుతున్నారు.

దర్యాప్తు కొనసాగుతున్నది.

'ప్యాస్‌పోర్టుపద్ధతి అమల్లోకి రాబోతున్నదనేభయమే తూర్పుబెంగాల్ ప్రజల విపరీత వలసకు కారణం'

—ఉపమంత్రి చాందా అభిప్రాయం

కలకత్తా, అక్టోబరు 12: తూర్పు బెంగాలునుండి పశ్చిమ బెంగాలుకు వలసవచ్చినవారిలో విశేషభాగము ప్యాస్‌పోర్టు పద్ధతి అమలులోనికి వస్తుందని భయపడి వచ్చిన వారనే అభిప్రాయాన్ని భారత ప్రభుత్వ వైదేశికశాఖ ఉపమంత్రి శ్రీ ఏ. కే. చాందాగారు నేడు ఇక్కడ వెల్లడించారు.

శ్రీ చాందాగారు శరణార్థులను కేంద్రీకరించిన శిబిరాలను చూచి చాలమంది కొందికీకులతో మాటాడుగంటల సేపు మాట్లాడారు.

'ప్యాస్‌పోర్టు పద్ధతి అమలులోనికి వస్తే, భారతదేశానికి తమకు సంబంధమేమీ లేకుండా పోతుందని వారు భయపడుతూవున్నారు. ఈ భయాన్ని పోగొట్టడానికి పాకిస్థాను రేడియో ప్రచారమూ చేయకపోవడం పంతాపకరం. ఇట్టిప్రచారం చేసినట్లయితే యింతమంది భారతదేశం వచ్చేవారు కారు," అని చాందాగారు అన్నారు.

పరిహద్దున ఈశరణార్థులకు కల్పించిన సౌకర్యాలు గూడా మంత్రి చూచారు. 'దుర్భర కష్టంలో వున్నవీరికి తగిన సహాయం చేయడం మానవతీతమైనపని. అయినప్పటికి అధికార్లు సహాయం బాగా చేస్తున్నారు. సహాయంచేసే శిబ్బందిని నేటి నుంచి హెచ్చించారని తెలుసుకోడం సంతోషం కలిగిస్తున్నది. పాకిస్థాను సరిహద్దు పట్టణమైన బెనాపోల్ లో కస్టమ్సు శోధనలో పాకిస్థాన్ మిలిటరీవారు పాల్గొంటున్నారని నేడు వచ్చిన వర్తమానాలు శరణార్థులు మంత్రికి ఫిర్యాదు చేశారు.

రోజుకు 3 వేల మంది

ఇదివరకు రోజుకు 1100 మందితూ, బెంగాలునుంచి వస్తూవుండేవారు కాని యిప్పుడు వస్తున్న వారి సంఖ్య మూడువేలకు మించింది' అని శ్రీమతి రేణుకారే పతి చెప్పింది. ఈ కాస్య సరిహద్దున వ. దివజ్ పూరు, కూల్చా మీదుగా ప్రతిరోజూ భారతదేశంలోనికి ప్రవేశిస్తున్న వారి సంఖ్య దీనిలో చేరలేదు. స్థానికపాఠశాలలో మూడువేలమందికి ఆశ్రయం యిచ్చారు. రోజుకు 1,500 కంటె యెక్కువమందిని వివిధ శరణార్థి శిబిరాలకు చేర్చ వీలులేకపోవడంవల్ల బోగాగోన్, నీల్దాల శరణార్థులతో క్రిక్కిరిసివున్నాయి. వానవల్ల వారిని వివిధ శరణార్థి శిబిరాలకు పంపడం సాధ్యం కాకపోవచ్చు' అని శ్రీమతి రేణుకారే అన్నది.

ఫ్రెంచి ఇండియాలో ఫ్రాన్స్‌వైఖరి

వామ పక్షపత్రిక విమర్శ

పారిస్, అక్టోబర్ 12: ఫ్రెంచి ఇండియాలో జనవాక్యం నిర్ధారణ చేసే విషయమై ఇంకా ఎవరితోనూ చర్చించేది లేదని ప్రధాని నెహ్రూ చేసిన ప్రకటనకు జవాబుగా ఫ్రెంచి ప్రభుత్వం ఈ వారంలో ఒక ప్రకటన చేయవలసిందని విదేశాంగ కార్యాలయోద్యోగులు వెల్లడించారు. విదేశాంగ శాఖోద్యోగులు నెహ్రూ ప్రసంగాన్ని పరిశీలిస్తూ, పుదుచ్చేరి లోని ఫ్రెంచి అధికారులతో సంప్రదింపులు జరుపుచున్నారు.

కమ్యూనిస్టు వ్యతిరేక వామపక్ష పత్రిక ఫ్రాంక్ తీర్యూ నిన్న ఫ్రెంచి ఇండియా విషయంలో ఫ్రాన్స్ వైఖరిని విమర్శిస్తూ ఒక వ్యాసం వ్రాసింది.

40 కోట్ల మంది భారతీయులపై తన అధికారాన్ని బ్రిటన్ వదులుకుని పోగా, 8 లక్షల మంది మీద అధికారంకోసం ఫ్రాన్స్ పెనుగులాడటం చాలా విపరీతంగా ఉన్నది. న్యాయంగా జరిగిన జనవాక్యంలో చంద్రనగర్ ప్రజలు ఇండియాలో చేరిపోవాలని కోరారు. కాని ఆ తర్వాత ఒకమారా అధికారంలోకి వచ్చి ఇతర అధివేశాల్లో ప్రజాస్వామిక ఎన్నికలు లేకుండా, భయానే పరిపాలన జరుపుతున్నది.

రెండు సంవత్సరాల కిందట భారత ప్రభుత్వానికీ, ఫ్రాన్సుకూ జరిగిన ఒప్పందం కుదిరింది. ఆ ప్రాంతాలు ఇండియాలో చేరటానికి ఫ్రాన్స్ అడ్డు చెప్పలేదు.

ఈజిప్టులో దురాశాపరులైన దొంగవ్యాపారులపై కఠిన చర్యలు: రాజకీయఖైదీలవిడుదల

కెయిరో, అక్టోబరు 12: ఇఖ్వాన్ అల్ ముస్లిమను (ముస్లిం బ్రదర్ హుడ్) తాలుకు ఒక్క ఖైదీని తప్ప తక్కిన రాజకీయఖైదీలనందరిని ఈజిప్టుప్రభుత్వం వదిలిపెట్టింది. ఈ ఖైదీగాక మరి 10మంది కమ్యూనిస్టు కార్యకర్తలు గూడా ఇంకా ఖైదులో వున్నారు

ఈజిప్టులో జనాభా పెరుగుదలను అరికట్టడానికి సంతాననిరోధం ఒక మార్గము కావాలన్న చర్చలు జరుగుతున్నాయి.

కొంతమంది చాందసులు తప్పతక్కిన పెద్దమనుష్యులంతా ఈ మార్గాన్ని అనుసరిస్తే, ఈజిప్టు ఆర్థికంగా బాగుపడుతుందని భావిస్తున్నారు. అయితే ఇందులో కొంతలాభం, కొంతనష్టం రెండూ వున్నాయని ఆర్థిక వేత్తల వూర్రం అంటున్నారు. జనాభా పెరుగుదలను అరికడితే జీవితప్రమాణం హెచ్చుతుంది నిజమేకాని, ఈజిప్టురైతుకు అతని సంతానం ఒక ఆస్తివంటిదన్న సంగతిని మరిచిపోకూడదు. అతడు, అతనిపిల్లలు కలిసి పొలాల్లో పనిచేసుకుంటారు. వీరుతప్ప అతనికి వేరే పెట్టుబడి ఏమీ లేదు అని వారు వాదిస్తున్నారు.

కెయిరో సుప్రీంకోర్టు నేడు అర్ధరాత్రి దాకా ధర్మాసనం వుండి 141 మంది దొంగవ్యాపారులను, ఎక్కువ ధరలకు సరుకులను అమ్మేవాళ్లను విచారించి శిక్షించింది. వారికి 1, 7, 4, 6 నెలల చొప్పున ఖైదు శిక్షను విధించడమేగాక 200 పౌనుల చొప్పున జరిమానాలను గూడా వడ్డించింది.

ఆహారధాన్యాలను దొంగచాటుగాదాచేరకంవారిని పట్టుకొని, పోలీసులు, సైనికులు ఆ సరుకును బజార్లలో అమ్మకానికి పంపించి వేస్తున్నారు. చాలా దురాశాలు ఐచ్ఛికంగా ధరలనుతగ్గించి సరుకును అమ్ముతూ జీవితవ్యయభారం తగ్గడానికి తోడుపడుతున్నాయి.

మాజీరాజు ఫరూక్‌కు పమాద్ అబ్దుల్ ఖాదర్ అనే అతని హత్యతో సంబంధంవున్నట్లు ఆయన నేరకుడే అయిన మహమ్మద్ హసన్ అంగీకరించిన కారణం చేత, ఆయన్ను ఈజిప్టు అప్పగించి వేయవలసిందని ప్రభుత్వం ఇటలీప్రభుత్వాన్ని అర్థించగలదని తెలుస్తున్నది.

ఫ్రెంచి ఆఫ్రికా విషయంలో ఎవరి జోక్యాన్నీ ఫ్రాన్సు సహించదట

అమెరికాకు ప్రధాని పినే హెచ్చరిక

పారిస్, అక్టోబరు 12: ఫ్రాన్సు అంతరంగిక వ్యవహారాలలో "అనవసర జోక్యం కల్పించుకోవద్దని" ఫ్రెంచి ప్రధాని అంత్వాన్ పినే అమెరికా ప్రభుత్వానికి ఈమధ్య కొంత గట్టిగానే హెచ్చరిక చేశాడు. దాని మీద ఇవాళ మీట్‌లో ఉపన్యాసంజేస్తూ పినే, ఫ్రెంచి ఆఫ్రికావ్యవహారాలలో కూడా తాము ఎవరి జోక్యమూ సహించదలుచుని స్పష్టంచేశాడు.

"అమెరికా ఫ్రాన్సులమైత్రి శాశ్వతమైనది. అమెరికా అంటే ఫ్రెంచివారికి చాలా ఆదరం గౌరవమూ వున్నాయి. ఈ విషయాలను ఎవరూ కాదనలేరు పరిగణా ఆ మైత్రి ఈ గౌరవం చిరస్థాయిగా వుంటాయనడానికి కూడా సందేహం లేదు. ఫ్రాన్సు అట్లాంటిక్ ప్రపంచంనుంచి వేరు పడటం ఎంత అసంభవమో ఆఫ్రికా ప్రపంచం నుంచి వేరుపడటం కూడా అంతే అసంభవం. అగ్రరాజ్యమైన ఫ్రాన్సు తనప్రతిష్ఠ తిని ప్రాబల్యాన్ని నిలుపుకోవాలి. ఫ్రాన్సు యొక్క యోగక్షేమాలు ముఖ్యంగా ఫ్రెంచి వలస ప్రాంతాలమీదనే ఆధారపడివున్నాయి" అని ఆయన ఖచ్చితంగా చెప్పినట్లు తెలుస్తోంది.

బీగంపేటలో రాజాజీ

సికిందరాబాదు, అక్టోబరు 18: మద్రాసు ముఖ్యమంత్రి సి. రాజగోపాలాచారిగారు ఢిల్లీకి పోతూ పోతూ ఇవాళ ఉదయం బీగంపేట విమానాశ్రయంలో కాసేపు ఆగారు. శ్రీ యం. కె. వెల్లోడీ, దివాన్ బహదూరు ఆరావముదయ్యంగారు ప్రభృతులు విమానాశ్రయానికి వెళ్ళి ఆయనను కలుసుకొన్నారు.

అమెరికాలో కొత్తరకం రేడియో చోదిత అస్త్రాల నిర్మాణం

వాషింగ్టన్, అక్టోబరు 12: శత్రువిమానాలను వేటాడి కూల్చివేయడానికి అమెరికా "నైక్" అనే కొత్తరకం రేడియో చోదిత అస్త్రాలను తయారుచేస్తున్నట్లు, ప్రస్తుతం వాడకంలో వున్న విమాన విధ్వంసక శతఘ్నులు క్రమంగా ఉపయోగం తప్పిపోయి. ఈ నైక్‌లే వాటి స్థానాన్ని ఆక్రమించగలవనీ తెలుస్తున్నది. 1952 వ సంవత్సరాంతంలోగా ఇట్టి అస్త్రాలను వెయ్యింటిని తయారు చెయ్యాలని అమెరికా నిశ్చయించుకున్నట్లు తెలుస్తున్నది. ఈ అస్త్రాల ప్రయోగంలో శిక్షణ ఇవ్వడానికి ఫోర్టు బ్లిస్‌లో ప్రత్యేకంగా ఒక స్కూలు కూడా ఏర్పాటు చేయబడిందట.

తుంగభద్ర మెరక కాల్వ

వెంటనే పని ప్రారంభించాలని ప్రధాని నెహ్రూకు నచ్చచెప్పినట్లు సంజీవరెడ్డిగారి ప్రకటన

విజయవాడ, అక్టోబరు 13: ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు నీలం సంజీవరెడ్డిగారు, యి వాళ యి/క్కడ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, భారత ప్రధాని పండిత జవహర్‌లాల్ నెహ్రూ, మద్రాసు వచ్చిన పుడు తుంగభద్ర మెరక కాల్వ త్రివ్వకాన్ని వెంటనే ప్రారంభించడం అవసరమని రాయలసీమలో ప్రస్తుతం ప్రబలిన నిరుద్యోగ నిర్మూలనకు యిది ఉపకరించునని వారికి తెలియజేసినట్లు చెప్పారు.

ఈమెరక కాలువ త్రవ్వడానికి 9 కోట్ల రూ ఖర్చయి నప్పటికి 8 లక్షల ఎకరాల భూమి సాగులోకివస్తుంది. ఈ కాల్వలను పంచవర్ష ప్రణాళిక లో చేర్చి, వెంటనే త్రివ్వకాన్ని ప్రారంభించి, తొమటీడితి రాయలసీమ ప్రజలకు సహాయ పడెదరని ఆశిస్తున్నాను అని రెడ్డిగారన్నారు. పి. టి. ఐ.

కృష్ణ ఆనకట్ట

ప్రభుత్వానికి పరిశీలనసంఘ నివేదిక

మద్రాసు, అక్టోబరు 13: కృష్ణ ఆనకట్ట పరిస్థితిని విచారించుటకు నియమింపబడిన వెంకటకృష్ణయ్యగారు కమిటీ నివేదిక మద్రాసు ప్రభుత్వానికి అందినదనీ మద్రాసు ప్రభుత్వంవారు దాన్ని పరిశీలిస్తున్నారని మద్రాసు పబ్లిక్ వర్క్సు శాఖామంత్రి శ్రీ రంగారెడ్డిగారు నేడు పత్రికా ప్రతినిధులకు చెప్పారు.

కమిటీలో వెంకటకృష్ణయ్యగారికి తోడు రావెన్యూబోర్డు సభ్యులు టి. ఎన్. ఎస్. ఛీఫ్ ఇంజనీరు వెంకటాచారిగార్లు ఉన్నారని పాఠకులకు విదితమే. తనివేదిక మీన్న సాయంత్రం ప్రభుత్వానికి అందినదని తెలుస్తోంది.

ప్రకటన

ఢిల్లీ క్లాత్ & జనరల్ మిల్సు కంపెనీ, లిమిటెడ్.,

'జన్‌తా, షాలిమర్' & 'ఎస్‌క్వైర్' రెడీమేడ్ దుస్తుల అమ్మకమునకు

చిల్లర స్టోరు

దిగువ ప్రదేశములలో ప్రారంభించుచున్నారని తెలుప సంతసించుచున్నాము.

షాపు నం 2, పసుమర్తి మాన్షన్, 228, గోవిందప్పనాయకన్ వీధి, మద్రాసు-1.

మరియు

ఉషా సూయింగ్ మెషిన్ కంపెనీ లోపల, నం 30, జనరల్ పాటర్సురోడ్డు, మద్రాసు-2.

గృహావసరవస్త్రములు

లాంగ్‌క్లాత్ బెడ్ షీట్లు	90"x54"	ఒకటికి	రు. 4-8	సన్నని లాంగ్‌క్లాత్ దిండు వరలు	
డిటో	99"x54"	,,	రు. 4-14		18"x28" ఒకటికి రు. 1-9
రంగుల్లో బెడ్ షీట్లు	90"x54"	,,	రు. 5-0	డిటో	16"x26" ,, రు. 1-12
డిటో	99"x54"	,,	రు. 5-6	డిటో	18"x28" ,, రు. 1-14
దోమతెర బెడ్ షీట్లు	90"x54"	,,	రు. 5-0	దోమతెర టిపాయికవర్లు	34"x34" ,, రు. 3-0
డిటో	99"x54"	,,	రు. 5-6	ఆర్టుక్లిల్లు టిపాయికవర్లు	34"x34" ,, రు. 3-5
డెనూస్కు బెడ్ షీట్లు	90"x54"	,,	రు. 12-12	టేబుల్ నాప్కిన్లు (పురుషులకు)	16"x16" డజన్ రు. 5-12
డెనూస్కు తువ్వాళ్లు	17"x17"	,,	రు. 1-2	,, (స్త్రీలకు)	9"x9" ,, రు. 3-0
డెనూస్కు టేబిల్ కవర్లు	54"x54"	,,	రు. 6-12	డోమ్ తెర్లు	78"x42' x52" ,, రు. 12-0
				డిటో	72"x38"x49" ,, రు. 7-0

షర్టులు

తెలుపు పొట్టి చేతులు	ఒకటికి	2-14
తెలుపు సెలులర్ పొట్టిచేతులు	,,	8-8
షాలిమర్ తెల్ల పోప్లిన్ పొట్టిచేతులు	,,	4-11
షాలిమర్ అద్దకం పోప్లిన్ పూర్తిచేతులు	,,	5-15
ఎస్‌క్వైర్ తెలుపు పొట్టిచేతులు	,,	10-11
ఎస్‌క్వైర్ అద్దకం పూర్తిచేతులు	,,	18-1
స్కాట్ కైప్ (పిన్నలు, పెద్దలు)		2-13 నుంచి
కాకీ సెలులర్ గుడ్డ		4-0 వరకు
మిలిషియా గుడ్డ పొట్టిచేతులు		2-12 ,,

పాంట్లు

కాట్ డ్రిల్లు నాణ్యతైనది	ఒకటికి	రు. 10-11
కాట్ డ్రిల్లు మధ్యరకం	,,	రు. 6-6
కాకీ డ్రిల్లు మధ్యరకం	,,	రు. 6-10
మిలిషియా గుడ్డ	,,	రు. 4-7

బుష్ షర్టులు

నాణ్యతైన పోప్లిన్ పొట్టిచేతులు	ఒకటికి	రు. 12-9
ఆర్టులిల్కు షాలిమర్ పొట్టిచేతులు	,,	రు. 6-15
టస్సార్ నాణ్యతైన పొట్టిచేతులు	,,	రు. 7-12
మిలిషియా గుడ్డ పొట్టిచేతులు	,,	రు. 4-10

పాలురకు షర్టులు & హాఫ్ పాంట్లుకూడా అనేక నమూనాల్లో లభించును.

మునిసిపాలిటీలకు, క్లబ్బులకు, ఆసుపత్రులకు, సంస్థలకు అవసరమైన వస్త్రములు మేము పంపగలము.

హోల్ సేల్ పాకిట్టులు :

మెసర్సు. M మోహన్‌లాల్ & కంపెనీ, 472. టంకసాలవీధి, మద్రాసు.

గంటల పంచాంగం

పందవ సం॥ ఆశ్వయుజ బ॥ ఏకాదశి 1952 సం॥ అక్టోబరు 14 మంగళవారం
మం॥ ఏకాదశి రా 9-57ముహు తె 4-31 వర్జ్యం ప -0 ల 4-48 కు.
బ॥ ద్వాదశి అక్టోబరు 15 బుధవారం
బు॥ ద్వాదశి రా 12-14 లూత 24-0 వర్జ్యం ప 1-25 ల 3-12 కు.

ఆంధ్రపత్రిక

ఒకరు లేయని యొకరింపని బహువిధ యుక్తియును కన మహనీయ కరిగి ఆ నొడలుకు నవిసేయుటకొరకయుటకు పరమపరమ్మవధముం కెల్లన్-(మహాభారతము)

పందవ సం॥ ఆశ్వయుజ బ॥ ఏకాదశి
మంగళ వారం

ఫ్రాన్సుకు హెచ్చరిక

ఫ్రెంచి ఇండియా భాగాలు భారత దేశంలో చేరేవిషయంలో రిఫరెండానికిగాని, ప్లెబిసైటుకు గాని తాము అంగీకరించలేమని భారతప్రభుత్వము ఫ్రాన్సు ప్రభుత్వానికి తెలియజెప్పింది. అలా చెయ్యటంతప్ప భారత ప్రభుత్వానికి గత్యంతరం లేదు. ఆ పరిస్థితిని తెచ్చి పెట్టింది ఫ్రాన్సు అధికారులు. అందుకు బాధ్యతను వారే వహించవలసి యుంది.

గత గురువారం భారత ప్రధాని పండిత నెహ్రూ బహిరంగ సభలో ఉద్ఘాటించినట్లు, ఫ్రెంచి అధికారులు రిఫరెండం జనవాక్య నిర్ధారణ అనే ప్రతిపాదనను భూ స్థాపితం చేశారు. ఇప్పటికి మూడు సంవత్సరాల క్రితం జనాభిప్రాయ సేకరణకు ఒప్పందం జరిగింది. అది జరగకుండానే కాలం గడచి పోతున్నది. అసలు బ్రిటిషు ప్రభుత్వ ఆధిపత్యం అంతమవటంతోనే ఫ్రెంచి, పోర్చుగీసు భాగాలు కూడా భారత దేశంలో లీనమయి పోవలసింది. భారత ప్రభుత్వం శాంతియుతంగా సమస్యను పరిష్కరించ దలచుకుని ఓర్పు వహించింది. ప్లెబిసైటుకు అంగీకరించింది. కాని భారతప్రభుత్వ ఓర్పును ఫ్రాన్సుప్రభుత్వం బలహీనంగా ఎంచినట్లున్నది. జనవాక్యసేకరణ జరుపుతామని అది న్యాయంగాను సక్రమంగాను జరగకుండా ఉండటానికి ఎన్ని అవసవ్యవపునులు జేయవలెనో అన్నీ చేస్తూవచ్చారు. భారత దేశంలో విలీనం కావాలన్న వారికి మాన ప్రాణ రక్షణలు లేకుండా పోయినాయి. అలాంటి వారిని అక్కడ నిలువకుండా జేయడానికి అవసరమైన దౌర్జన్య చర్యలన్నీ గూండాలద్వారా జరుగుతున్నాయి. భారతదేశంలో కలిసి పోవలెననే సాలెకి నాయకర్ అనే అతనిని గూండాలు తుపాకితో కాల్చివేశారు.

ఈ విధంగా పరిస్థితులుంటే న్యాయమైన జనవాక్య సేకరణ జరగటం కల్ల. ఆ పరిస్థితిని ఫ్రెంచి అధికారులే తెచ్చిపెట్టారు. పండిత నెహ్రూ చెప్పినట్లు అది భూస్థాపితమై పోయింది. ఇక ఆ ప్రతిపాదనను పెళ్ళగించి ఉద్ధరించటానికి వీలులేదు. పరిస్థితులనుచూస్తే ఈ దౌర్జన్యపరిస్థితులు కేవలం ప్రేరేపణవల్లనే జరిగాయనే అభిప్రాయానికి అవకాశం ఏర్పడుతోంది. అధికారులు వాటి నివారణకు చర్యలు తీసికొనడం లేదు. వాటిని నివారించ శక్తిలేనపుడు జనాభిప్రాయసేకరణ సవ్యంగా జరువలేదు. అలాంటపుడు పరిపాలన మాత్రం ఏమి చేయగలదు, కాబట్టి ఫ్రాన్సు ప్రభుత్వం మారుమాటాడకుండా సాధ్యమైనంత శీఘ్రంగా తమక్రిందనున్న ప్రదేశాలను వెంటనే భారత ప్రభుత్వానికి అప్పగించటం మంచిది.

జనాభిప్రాయ సేకరణ ప్రతిపాదనకు భారతప్రభుత్వం స్వస్తి చెప్పినట్లే ఎంచవచ్చు. ప్రధాని నెహ్రూ ఉపన్యాసం ఆ అంశాన్ని స్పష్టం చేసింది. భారత దేశానికి అప్పచెప్పవలెనను "అనలు విషయముమీద ఇహ చర్చగాని, జనవాక్య సేకరణకాని అనేది ఉండదు. దానికి అంగీకరించడంవల్ల ఏర్పడే మిగతా అంశములమీద చర్చలు జరుగవచ్చు. అంతే" అని ప్రధాని నెహ్రూ. విస్పష్టం చేశారు. ఫ్రెంచి ప్రభుత్వము కనుక వాస్తవికదృష్టితో వ్యవహరింద చలచిన్లయితే భారత ప్రధాని నూదనకు అంగీకరించక తప్పదు. బ్రిటిషువారు పోయిన తరువాత వారింకా అక్కడక్కడ కూర్చొని యుండటం హాస్యాస్పదం. భారత దేశ ఆత్మగౌరవానికి భంగకరం. ఈ ఫ్రెంచి పోర్చుగీసు కుంపట్లను అతిశీఘ్రంగా తొలగించటం అవసరం.

సాలూరు పురపాలక సంఘ ఎన్నికల ఫలితాలు

సాలూరు, అక్టోబరు 10: ఈ నెల 6 వ జరిగిన ఎన్నికలలో ఈపురపాలక సంఘ సభ్యులుగా ఈదిగువ వారెన్నికైనారు. 1- పంగపండు స్వామినాయుడు 2-జ. తాడూరు చిన్నయ్య 3-రి చింతకడ సంతాని 3- సూర్యనారాయణదేవు 4- సాలూరు జమీందార్ లక్ష్మీనరసింహసన్యాసి రాజా (పోటీలేదు) రి సుందర జగన్నాయకులు 6- పుల్లి కామరాజు 7-జ మాదేటి పెద్దబాబు 7-రి రాయిజే జమ్మ 8-జ తిరుమరెడ్డి తిరుపతి (పోటీలేదు) 8-రి పసుపులేటి మేరమ్మ (పోటీలేదు) 9- చిట్లు వేణుగోపాలం 10-సినిమాకార్మ 11-గొర్లె నరసింహం నాయుడు 12-జ కొట్టక్కి పుచెలరావు 12-రి పల్లిరామస్వామి 13 లేకిరెడ్డి సన్యాసినాయుడు. 14 అట్లు ఎరుకు నాయుడు 15 వల్లూరు సింహగిరి 16 గొర్లె పరదేశినాయుడు.

ఎకరానికి 4000 పౌనుల జొన్నలు

హైదరాబాదు, అక్టోబర్ 9: ఉస్మానాబాదు జిల్లా హబర్ గాం గ్రామంలో దాదారావు భోజే అను ఒక వ్యవసాయదారుడు ఎకరానికి4000 పౌనుల జొన్నలు పండించిన సంగతి పాఠకులకు తెలిసిందే. అందుకు ఆ హలికుడు చేసిన కృషిఇది.

ఆయన భూమిని బాలా బాగుగా ఉంచుకొన్నాడు. దేవదారులలో ఆరు పొట్టు మరవాగళ్ళతో నాల్గు జతల ఎద్దులతో 10 అంగుళాల లోతు వరకు దున్నినాడు. ఆధునికి తగినంత ఎఱువు పెట్టించాడు. 100 గొఱ్ఱెలను వరుసగా పదిరోజుల వరకు ఆ భూమిలో మేపి పెంట కట్టినాడు. ఆ తరువాత వ్యవసాయ క్షేత్ర అవరణలోని మురిగిపోయిన ఆకు అలములను ఎకరానికి 20 బండ్ల చొప్పున తోలించాడు. దగ్గిజాతికి చెందిన జొన్న విత్తులను నాటినాడు. మూడు రంధ్రములు గల జడ్డిగం సహాయంతో ఎకరానికి 6పౌనుల చొప్పున జొన్న విత్తులను వేశాడు. అక్టోబరు నెలలో అవసరమైనంతోట్లలో దట్టంగా జొన్నపంట ఉన్న చోట కొంత వరిని వేశాడు. కలుపు మొక్కలను మూడుసారులు పారతో త్రవ్వి, రెండు సారులు చేతితో తీసి, తన చేనును శుభ్రంగా ఉంచుకొని కలుపు లేకుండా చేశాడు. మొత్తంమీద తన చేనుకు తన బావినుంచి పార్లు నీళ్లు పెట్టినాడు. ఒకసారి నీరు పారించిన తరువాత 12-15 రోజుల వ్యవధి ఇచ్చాడు. పంటకు వస్తున్న చేనుకు పక్షులనుండి నష్టం రాకుండా తగు జాగ్రత్త వహించాడు.

సింగరేణి కార్మికుల సమావేశం

యల్లందు (కొత్తగూడెం) అక్టోబరు 10: యల్లందు బొగ్గు గనులకు చెందిన కార్మికుల సభ ఒకటి టి. సి. విల్లియమ్సుగారి అధ్యక్షతన నిన్న నిక్కడ జరిగింది. సింగరేణి కార్మిక యూనియన్ మాజీ కార్యదర్శి కె. ఆర్. అబ్బయ్యగారు గనుల యజమానులకు వ్రాసిన ఒక ఉత్తరసంగతిపై సభలో పెద్ద విమర్శ జరిగింది. మాజీ కార్యదర్శి చర్యలను అందరూ నిరసించారు.

ఈసింగరేణి బొగ్గుగనుల కూటమిలో 8 కోట్లరూ బొగ్గు ఉత్పత్తి అవుతున్నా ఈగనులలో పని చేస్తున్న కార్మికులపరిస్థితి మరియే పరిశ్రమ తాలూకు కార్మికులకన్నా చాలా అధ్వాన్నంగా ఉన్నదని టి. బి. విఠల్ రావుగారు చెప్పారు.

అధికధరలవల్ల బ్రిటిష్ ప్రజల స్థితి

పెట్టుబడి రాజ్యాల వ్యవస్థపై రష్యా ఉపప్రధాని విమర్శ

మాస్కో, అక్టోబర్ 12: "ఇప్పుడు ధనికవాడదేశాల్లో విజృంభిస్తున్న అధిక ధరలవల్లను, ఆయుధ నిర్మాణ పోటీలవల్లనూ ప్రజలు ఎట్లా కడుపు కాల్చుకుంటున్నారో బ్రిటన్ పరిస్థితి స్పష్టంగా చెల్లడిస్తున్నది. బ్రిటన్ కార్మికులు యుద్ధానికి ముందు తింటున్నమాంసం, చెన్నా, పెసలలో నూటికి 40 వంతులు తక్కువగా నూత్రిమే గతిసం॥ తినకలిగారు. కన్సర్వేటివ్‌లు కానీ, లేబర్ నాయకులు కానీ కార్మికులపరిస్థితిని ఇకముందయినా బాగు చేయగలమని చెప్పలేక పోతున్నారు. "అని పోలిటెట్ ఉపప్రధాని అనస్తాస్ మికోయాన్ గతి సరువారంనాడు పోలిటెట్ యూనియన్ కమ్యూనిస్టు పార్టీ సమావేశంలో మాట్లాడుతూ విమర్శించారు.

ఈప్రసంగం నేడు ప్రావ్దాలో ప్రకటింప బడ్డది.

ఇప్పుడు బ్రిటిషు జాయకులు చేయకలిగిందల్లా, వారి ముఖాధికారులు మాత్రం. కార్మికులకు పైప్రపంచంలో స్వర్గ సౌఖ్యాలను వాగ్దానం చేయటమేనని మికోయాన్ నిరసించారు.

రష్యాలో అయిదో పంచవర్ష ప్రణాళిక

1951-56 సంలకు ప్రభుత్వ ప్లానింగ్ కమిషన్ తయారు చేసిన అయిదో పంచవర్ష ప్రణాళికను పోలిటిక్ కమ్యూనిస్టుపార్టీ మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించిందని మాస్కో రేడియో నేడు ప్రకటించింది.

పార్టీ సమావేశం ఇంకా రెండు పనులు మాత్రమే చేయవలసి వున్నది. పార్టీ కొత్త నియమావళిని నిర్ణయించటం, కొత్త కేంద్ర కమిటీని ఎన్నుకోటం ప్రస్తుత కమిటీ 13 సంలకిందట (యుద్ధానికి పూర్వం) ఎన్నుకోబడ్డది.

రష్యా ఉత్తర కొరియా స్టాలిన్ సందేశానికి

ప్రధాని సమాధానం

మాస్కో, అక్టోబరు 13: రష్యా ఉత్తర కొరియాలమధ్య రాయబార సంబంధాలు ప్రారంభమై ఇప్పటికి సరిగా నాల్గు సంవత్సరాలైంది. ఈ పండగ్నాన్ని పురస్కరించుకొని ఉత్తర కొరియా ప్రధాని కిమ్ ఇల్ సెన్ రష్యా ప్రధాని స్టాలిన్‌కు ఒక శుభసందేశాన్ని పంపగా, తదుపరి దానికి సమాధానంగా కొరియా స్వాతంత్ర్యోద్యమం సఫలం కావాలని ఆశీర్వదిస్తూ, కొరియా ప్రజలను అభినందిస్తు మార్షల్ ఇల్ సెన్‌కు ఒక ప్రతి సందేశాన్ని పంపించారు.

బీహారులో వరదలవల్ల పంటలనష్టం

పాట్నా, అక్టోబరు 12: సెప్టెంబరు ఆఖరువారంలో బీహారులో అకస్మాత్తుగా వచ్చిన వరదలు బాంగడంబల్లదర్భాంగా జిల్లాలలో 500 చదరపుమైళ్ళ ప్రాంతం జలమయమయింది. 80 వేల ఎకరాలలో పున్న పరిపైరుకు చాలా నష్టం కలిగింది. క్రొత్తగా చల్లిన విత్తనాలుకూడా పాడైపోయినవని తెలుస్తున్నది. దాదాపు 20 వేల యిళ్లు కూలిపోయినవని అధికార అంచనాలు తెలుపుతున్నాయి.

బీహారు రిపెన్యూశాఖ మంత్రి శ్రీ కృష్ణవల్లభసాహేబ్ గారు గురువారం నాడు వరదలకు లోనైన ప్రాంతంలో పర్యటించి బస్తుపడినవారికి శీఘ్రంగా సహాయం చేయడానికి యేర్పాటులు చేశారు.

కాళిదాస జయంతి

ఉజ్జయిని (మధ్యభారత్) అక్టోబరు 12: మధ్యభారత్, ఉత్తరప్రదేశాల విద్యాసంస్థలు, సాహిత్య సంస్థలు కలిసి అక్టోబరు 19 వ తేదీన మహాకవి కాళిదాస జయంతి జరప నిశ్చయించి కాళిదాసు జన్మదినమే దోషరహితంగా తెలియదు కాని మధ్యభారత్ ప్రభుత్వం సూచించిన అక్టోబరు 19 వ తేదీని జన్మదినంగా ఉజ్జయినీ పరిశోధన సంఘం ఆమోదించింది.

బ్రిటన్ రష్యాల వాణిజ్య ఒడంబడిక

లండన్, అక్టోబరు 12: బ్రిటను రష్యాలు లండనులో ఈ వారంలో ఒక కొత్త వాణిజ్య ఒడంబడికను వ్రాసుకోగలవని తెలుస్తున్నది. ఈ ఒడంబడిక ప్రకారం రష్యా బ్రిటనుకు క్రిందటి సంవత్సరంలోవలెనే ఆహార ధాన్యాదికాలు సప్లయి చేస్తుంది.

ఇటలీలో రాజకీయపక్షాల సంఘర్షణ

మిలన్, అక్టోబరు 12. నియో ఫాసిస్టులకు కమ్యూనిస్టులకు మధ్య ఈ వేళ ఇక్కడ సంఘర్షణ జరిగి అనేకమంది గాయపడ్డారు.

హస్తకార్తెవర్షమునకు కర్షకులహర్షం

కృష్ణాపురం (గన్నవరంతాలూకా) అక్టో 11: కొన్ని నెలలుగా వర్షములు లేక పంటలు పాడైపోనున్న తరుణంలో, యీనెలరవ తేదీ లగాయతూ 10 వ తేదీవరకూ (హస్తకార్తెలో) యీ ప్రాంతమున మెట్ట మాగాణి పైరుకు అనుకూలమైన వర్షములు కురిసినందుకు కర్షకులు చాలా హర్షిస్తున్నారు (స్వ వి.)

'చిన్న ప్రాజెక్టులకే డబ్బు లేదు; పెద్దవాటికి ఎక్కడనుంచి వస్తుంది?'

పబ్లిక్ వర్క్స్ మంత్రి రంగారెడ్డిగారి ప్రకటన

మద్రాసు, అక్టోబరు, 13: "చిన్న చిన్న ప్రాజెక్టులకే డబ్బులేకుండా ఉన్నప్పుడు, కృష్ణా పెన్నాయకుగాని నందికొండకుగాని డబ్బుఎక్కడనుంచి వస్తుంది? అందువల్ల ఏ పెద్ద ప్రాజెక్టు నిర్మాణం ప్రస్తుత ఆర్థిక స్థితిలో సాధ్యం కాదనుకుంటాను," అని మద్రాసు ప్రభుత్వ పబ్లికు వర్క్సు శాఖా మంత్రి నాయుడు రంగారెడ్డిగారు ఇవాళ పత్రికా ప్రతినిధులతో అన్నారు.

ఖోస్లా కమిటి నివేదిక అందినదా అని ఒకరుఅడగ్గా, "ఏదీ? నేను చూడలేదు. మీలో ఎవరైనా చూపిస్తే సంతోషిస్తాను," అనే సమాధానాన్ని రంగారెడ్డిగారు పునర్ఘటన చేశారు.

కమిటి నివేదిక పరిమాణం, సారాంశం, పత్రికలకు లభించి అని ప్రచురించి నప్పుడు, మంత్రి అల్లా పెద్దపేమిటనగా, కాస్త వరంగా తనకు తెలియదని మంత్రిగారు అన్నారు. రాజకీయ పత్రికగా ఈ కూటమి అన్వయించుకోవలసి వచ్చినా అని ఒక రవగాని నేను చూడలేదంటున్నాను. నమ్మకతే నమ్మండి లేకపోతే లేదు," అని నవ్వుతూ మంత్రిగారు సమాధానం ఇచ్చారు. ముఖ్య మంత్రికన్న మందుగా మద్రాసు ప్రభుత్వ సమాధానం ఢిల్లీకి చేరి ఉండవచ్చునని ఒకరు సూచించగా తాము దీన్నిగూర్చి ఏమీ చెప్పలేమని మంత్రిగారు అన్నారు.

నందికొండ ప్రాంతం తప్ప మిగతా కోస్తాలోని ప్రధాన ప్రాంతాలన్నీ మంత్రిగారు సందర్శిస్తున్నారుగదా అనగా "ఖోస్లా కమిటి నివేదిక బయట పడనివ్వండి. అప్పుడు చూడవచ్చు" నని రంగారెడ్డిగారు చెప్పారు. "ఇంత కూచిన్న ప్రాజెక్టులకే డబ్బులేనిదిగా ఉన్నప్పుడు పెద్ద ప్రాజెక్టులు ఎక్కడ వస్తాయి? పెద్ద ప్రాజెక్టు ఏదీ సాధ్యం గాదు అని నా అభిప్రాయం," అని మంత్రిగారు సూచించారు. పోనీ నందికొండ డబ్బులేక పోతేచ్చుగాని, మద్రాసు ప్రభుత్వం అడుగుతూన్న కృష్ణా పెన్నారుకు డబ్బు లభించదా అని ఒకరు ప్రశ్నించగా "నందికొండకు ఉండదు. కృష్ణా పెన్నారుకు ఉండదు" అని మంత్రిగారు అన్నారు.

పంచవర్ష ప్రణాళికలోని రెండవ భాగంలో ఉదహరించే ప్రాజెక్టులకు ధనం ఎక్కడనుంచి వస్తోంది? ఆ బిడికి పెట్టబడే దీనికి లభించవచ్చు నకగా ఆ డబ్బు ఎంత వస్తుందో ఎవరు చెప్పగలరని మంత్రిగారు అన్నారు.

ముఖ్యమంత్రికి ప్రతిపక్ష నాయకుని లేఖ

మద్రాసు అసెంబ్లి ప్రతిపక్షనాయకులు తెన్నేటి విశ్వనాథంగారు మద్రాసు ముఖ్యమంత్రి చక్రవర్తి రాజాగోపాలాచారిగారికి ఒక లేఖవ్రాస్తూ ముఖ్యమంత్రి తమకు అసెంబ్లీలో చేసిన వాగ్దానం ప్రకారం ఖోస్లా కమిటి నివేదికను లభింప చేయాలని కోరారు. కాని ఇంతవరకు వారికి సమాధానం రాలేదని తెలుస్తోంది.

ప్రజాసోషలిస్టు పార్టీల విలీన కరణ

ప్రకాశంగారికి పశ్చిమగోదావరి ప్రజాపార్టి సూచన

కాకినాడ, అక్టోబర్ 12: యునైటెడ్ డెమొక్రాటిక్ ఫ్రంటు భంగంకాకుండా, ఇతర జాతీయ పక్షాలన్నిటినీ ఇందు చేర్చుకొని కార్యక్రమం కోసం సాగించాలని ప్రకాశం పంతులు గారిని కోరుతూ పశ్చిమగోదావరి జిల్లాకాంగ్రెస్ మజ్దూర్ ప్రజాపార్టీవారు మున్ముందు నిక్కడ తీర్మానించారు. ప్రజాసోషలిస్టు పార్టీల విలీనకరణను వీరు బలపరిచారు.

ఈవిలీన కరణ విషయమై తమ అభిప్రాయం రాష్ట్రసంఘానికి వ్యక్తపరిచే నిమిత్తం ఈసమావేశం జరిపారు. గాదిరాజు జగన్నాథరాజుగారు అధ్యక్షత వహించారు. ప్రధాన కార్యదర్శి పసల సూర్యచంద్రరావుగారు ప్రజాభిప్రాయం తెలుసుకోకుండా ఈపార్టీలు రెండూ కలిసిపోవడం ప్రజాస్వామ్య విరుద్ధమని, వాస్తవిక పరిస్థితులు తెలుసుకోకుండా, దానివల్ల వచ్చే పాథకబాధకాలు గ్రహించకుండా ఈ నాయకులు తమ విధంగా చేశారనీ అన్నారు. ఈ రెండు పార్టీలతో బాటు కమ్యూనిస్టు, ఫార్వర్డ్ బ్లాకు మొదలైన జాతీయపక్షాలన్నీ ఏకం కావాలన్నారు. యు. డి. ఫ్రంటుకు భిన్నంగాకుండా వ్యవహరించాలన్నారు. వీరిసూచనని వెంకటనారాయణగారు కమ్యూనిస్టులకు మార్క్స్ సిద్ధాంతముమీద మూఢనమ్మకమనీ, ఇప్పుడు లేనిమైన రెండు పార్టీలూ సత్యహింసలమీద నమ్మకమనీ, ఏమైనా కాంగ్రెసునుఎదుర్కోవడానికి ఫ్రంటు అవసరం కనుక అది విచ్ఛిన్నంకాకుండా చూడాలనీ అన్నారు రాజాజీ ప్రభుత్వం వచ్చాక ప్రజలకు కొంతమేలు జరుగుతోందన్నారు. అధ్యక్షుడు కాసవసభలోనే కాక బయటకూడా కాంగ్రెసేతర పక్షాలన్నీ కలిసి పనిచేయాలన్నారు. తిరి రామారావుగారుకూడా మాట్లాడారు. వి. వి. కృష్ణారావు, పొలిశెట్టి వెంకటసుబ్బారావు, నెక్కంటి వంకట్రామయ్య, భూపతిరాజు వెంకటసుబ్బంరాజు, లైంజు రామరాజు ప్రభృతులు 200 మంది సభలో పాల్గొన్నారు.

యాత్రకు బయల్దేరి చోరీకి దిగారు

వెండిగ్లాసులు, బంగారం పోలీసుల స్వాధీనం

మదరాసు, అక్టోబరు 13: కొన్నూరుకు చెందిన శివనాథ్ (30 యేండ్లు) జగత్ నారాయణ్ (30 యేండ్లు) గంగా ప్రసాద్ (32 యేండ్లు) అనే వారు కొత్తవెండిలోటాలు కొన్ని రోజులనుండి దైవ బజారులో అమ్ముతూ వచ్చినందున సందేహంమీద పోలీసులు శనివారంనాడు వారిని అరెస్టు చేశారు. వారివద్ద వెయ్యి రూపాయలు, 115 కొత్త వెండి లోటాలు శుద్ధమైన బంగారం తువక ఒక చేతిసంచి దొరికాయి. చోరి బందర్‌లో స్టేషను పరిధి యీ వస్తువులను వారు చోరీచేసి అట్టోరవ తేదీని మదరాసుకు వచ్చినట్లు పోలీసులకు సమాచారం తెలిసింది. అరెస్టు అయిన యీ ముగ్గురు మొదట రామేశ్వరం యాత్రచేసే ఉద్దేశ్యంతో బయల్దేరి మార్గ మధ్యాన దొంగ తనానికి గడంగినట్లు తెలుస్తున్నది.

ఆంధ్ర యూనివర్సిటి

మదరాసు అసెంబ్లీనుండి ఎన్నిక

మదరాసు, అక్టోబరు 13: మదరాసు అసెంబ్లీ 21-4-52వ తేదీ వాటికి వ్యవహరించని కారణమున ఆనియోజకవర్గం నుండి ఆంధ్ర విశ్వవిద్యాలయ సెనేటుకు ఎన్నుకోబడిన శ్రీ కె. మణ్మథంగారికి ఆ తేదీనుండి సభ్యత్వంపోయినట్లు భావించవలసియున్నదని గవర్నరుగారు ఉత్తరవు చేసియున్నారు. అసెంబ్లీనుండి ఆంధ్ర విశ్వవిద్యాలయం సెనేటుకు మగ్గురు సభ్యులను ఎన్నుకొనే నిమిత్తం 1952 జూను 30 వ తేదీ పాయం. 4 గంటలలోగా దాఖలైన నామినేషనుపత్రాలను రిజిస్ట్రారువారి దేవరలోని యూనివర్సిటీ ఆఫీసులో అక్టోబరు 22 వ తేదీ సా. 5-4గంటలకు పరిశీలన చేస్తారు. ఏ అభ్యర్థియైనా తన నామినేషన్ ఉపసంహరించుకోదలచేటయితే స్వయంగానాని పోస్టు ద్వారానాని వారాన్నాయనిచ్చ్యారానాని తమ అభిప్రాయమును రిజిస్ట్రారుకు లిఖితపూర్వకంగా అక్టోబరు 24వ తేదీ సా. 5-4గంటలలోగా తెలిపారి. ఆతరువాత అభ్యర్థుల సంఖ్య ఖాళీలకన్నా ఎక్కువగానుంటే ఓటింగ్ పత్రాలు నవంబరు 1 వ తేదీ శనివారంనాడు సభ్యులకు పంపడం జరుగుతుంది. నవంబరు 12 వ తేదీ సా. 4 గంటలకు మించకుండా వాటిని రిజిస్ట్రారుకు ఓటర్లు తిరిగి పంపివేయాలి.

పెకింగ్ శాంతి సమావేశ సమాప్తి

లండన్, అక్టోబరు 12: పెకింగులో 11 రోజులుగా జరుగుతున్న ఆసియా పసిఫిక్ శాంతి మహాసభ నేటితో ముగింపుకు వచ్చినట్లు న్యూ చైనా వార్తాసంస్థ చెల్లడి చేసింది.

భారత ప్రతినిధివర్గ నాయకుడు డా॥ సైఫుద్దీన్ కిచ్‌లూ ఉపసంహారోపన్యాసంతో సమావేశం సమాప్తం అయింది. జపాను కొరియా సమస్యలు, ఆర్థిక సాంస్కృతిక సంబంధాలూ, స్త్రీల హక్కులూ, ఇత్యాది అనేక విషయాలగురించి ఈ సమావేశంలో చర్చ జరిగింది. అగ్రరాజ్య పంచశీల శాంతి ఒడంబడిక కుదుర్చుకోవాలంటూ సర్వత్ర పూర్వకంగా తీవ్రంగా బోధా ప్రచారం సాగించాలని సభికులు తీర్మానించుకున్నారు. అంతేకాక ఆసియా పసిఫిక్ ప్రాంతాల ప్రతినిధులలో ఒక శాంతి అనుసంధాన కమిటీని ఏర్పాటు చేయాలని కూడా నిర్ణయించబడింది.

కొలంబియాలో కమ్యూనిస్టు సేనలు

బొగోటా, అక్టోబరు 12: కాక్రేడ్ రామిరెజ్ నాయకత్వాన కారెన్ సైన్యం పునస్సంఘటితం చేయబడినట్లున్ను, ఈ కమ్యూనిస్టు సైనిక విభాగం వెనిజులా, కొలంబియా మొదలైన దేశాలలో తన చర్యలను త్వరలో పునః ప్రారంభించగలదని తెలియవచ్చినట్లున్ను ఎల్ సిగ్లో అనే వార్తా పత్రిక ప్రకటించింది. యీ సైన్యం అనేక పటాలాలక్రింద విభజించబడింది; ఒక్కొక్క పటాలంలో వెయ్యేసి సైనికులు వున్నారట. ఇట్టి పటాలం ఒకటి త్వరలోనే కొలంబియాలోని లాస్ ఓరియంటేల్, అనే ప్రాంతానికి పంపబడనున్నట్లుగా తమకు తెలియవచ్చిందని సైగెస్సిన పత్రిక వ్రాసింది.

డా॥ యు. కృష్ణారావుగారు

మదరాసు, అక్టో 13: పరిశ్రమల మంత్రి డాక్టర్ యు. కృష్ణారావు గారు ఇవ్వాళ రాత్రి బయలుదేరి మెంగుళూరు వెళ్లి 26వ తేదీ ఉదయానికి తిరిగివస్తారు.

కోట ఎదుట రాష్ట్ర సత్యాగ్రహం

జరుగు లేటి మద్దులేటి ఆమరణ నిరశనదీక్ష

మద్రాసు, అక్టోబరు 13 కర్నూలు తాలూకా ఉయ్యాలవాడ గ్రామంలో రాయలసీమ వాస్తవ్యులు జరుగుల మద్దులేటిగారు నిన్న సాయంత్రంనుంచీ కోట ఎదుట ఆమరణ ప్రాయోపవేశం మొదలు పెట్టారు. అక్కడ ఒక అట్టపై ఇల్లా వ్రాసిపెట్టారు: "ఆంధ్రుల చిరకాల వాంఛ అయిన ఆంధ్రరాష్ట్రం స్థాపించక పోవుటచేతను, అంగుళం వ్యతిరేకులైన వ్యక్తుల పైనను, ప్రభుత్వము పైనను నిరసన తెలుపుతూ వారి మనస్సులు మార్చుకొనుటకును, వెంటనే రాష్ట్రంస్థాపన మవుటకున్ను ఆమరణ ప్రాయోపవేశం చేయుటకు నిర్ణయించి ప్రారంభించాను."

వెనక స్వామిదీక్షతోపాటు 36 రోజులు ఉపవాసం చేశారు.

కడపజిల్లా రాజంపేట తాలూకా వాస్తవ్యులు తిరుమలశెట్టి వెంకటయ్యగారు (30) నిన్న సాయంత్రంనుంచి నాల్గురోజులు రాష్ట్ర నిర్మాణంకోసం ఉపవాసం ప్రారంభించారు. బర్నెజాన్, గఫూర్, నాపాక సింహాచలంగారలు వారం రోజుల ఉపవాసం నిన్న ముగించారు. మవుంట్ రోడ్డులో ప్రకాశంగారింటి ముందు అమృతరావు శేషయ్యగారలు నాయకత్వంకోసం నాల్గో రోజు ఆమరణ ప్రాయోపవేశం చేస్తున్నారు.

మదరాసు, అక్టోబరు 12: శ్రీ నేపాక సింహాచలం, గఫూర్ ఖాన్, బర్మదాసు వీరు ముగ్గురూ కోటముందరు 7 రోజులు ఉపవాసం చేసి విరమించారు. తరువాత కర్నూలుజిల్లా మద్దులేటిగారు కడపజిల్లా వెంకటయ్యగారుఉపవాసం మొదలు పెట్టారు.

ప్రధాన మంత్రి ప్రకటన

స్వామిసీతారాం విమర్శ

భీమవరం, అక్టోబరు 13: వెనకస్వరాజ్యం విషయంలో బ్రిటిషువారు అవలంబించిన విధానాన్నే, నెల్లడించిన భావాలనే, ఉపయోగించిన భాషనే ఆంధ్రరాష్ట్రంగురించి ప్రధాన మంత్రి వాడుతున్నారని స్వామిసీతారాం ఆక్షేపించారు. ఆయన ధారణి మూరడానికి ముందే ఆంధ్రులు అహింసాయుతి ఆందోళనను తీవ్రంచేసిరాష్ట్రం సాధించుకోవాలని స్వామి హెచ్చరిస్తున్నారు. ప్రధాన మంత్రి పర్యటనను గురించి 'రాయు వచ్చాడు, వెళ్లనూ వెళ్లాడు' అన్నారు. స్వ. వి.

ప్రకాశంగారికి దీక్షోపవాస లేఖ

మద్రాసు, అక్టోబరు 13: ఆంధ్రరాష్ట్ర ఉద్యమనాయకి ప్రకాశం పంతులుగారు నాయకత్వం వహించేట్లు చేసేందుకుగాను, వారి యింటిముందు 4 రోజులుగా ప్రాయోపవేశంకొనసాగిస్తున్నటి అమృతరావు, పచ్చి శేషయ్యగారలు, ప్రకాశంగారికి నిన్న ఒక లేఖ వ్రాస్తు "మేము యీ ప్రాయోపవేశాన్ని అనాలోచితంగా కుగ్రహవంగా పంకల్పించలేదని, మీరు జాతీయత్వం వహించకపోతే మా పాదములచెంతనే అసువులు వదలుట తప్పదు" అని యీ ఉభయులు తమలేఖలో జ్ఞాపకం.

"మీరు ఏకీభవించని పక్షమా సీతారాం ఉద్యమానికి జాతీయత్వం వహించుని కోరుట మా ఉద్దేశ్యంకాదు. మీకు యిష్టమైన పద్ధతులలో, మీ ఉద్దేశ్యానుసరంగా రాష్ట్రసాధనకు బలవత్తరమైన ప్రజాఉద్యమ నిర్వహణకు జాతీయత్వం వహించవలెనని మేము గాఢంగా వాంఛిస్తున్నాము" అని ప్రకాశంగారికి యీ లేఖలో విజ్ఞప్తి చేశారు.

కాల్పుల విచారణ

హైదరాబాదు, అక్టోబర్ 13: క్రిందటి నెల 3, 4 తే. లో ముల్కీ ఉద్యమసందర్భంగా హైదరాబాదులో జరిగిన పోలీసు కాల్పులపై విచారణ చేయుటకు హైదరాబాదు హైకోర్టు న్యాయమూర్తి జగన్మోహన రెడ్డి గారి ఆధ్వర్యాన ప్రభుత్వంవారు ఏర్పాటు చేసిన విచారణకోర్టు ఇవాళ యథావిధిగా సమావేశమై, విచారణను 16 తే. నాటికి వాయిదా వేశారు.

సంస్థానంలోని వివిధ ప్రజాసంస్థల తరఫున దాఖలయ్యే వాజ్మూలాలన్నిటిని న్యాయమూర్తి జగన్మోహన రెడ్డిగారు 15 తే నాడు స్వీకరించనున్నారు. ప్రభుత్వం తరఫు వాజ్మూలాన్ని అడ్వొకేట్ జనరల్ రాజారామయ్యరుగారు కోర్టువారికి దాఖలుచేశారు. దాని నకర్లను ప్రజాసంస్థల న్యాయవాదులకు ఈవారంలోపల అందజేస్తారు. ప్రభుత్వం తరఫున సాక్ష్యమిచ్చే 132 మంది సాక్షుల జాబితాను కూడా రాజారామయ్యరుగారు ఇవాళ కోర్టువారికి సమర్పించారు. స్వ. వి.

కృష్ణా రివర్ వాలీ అథారిటీ

ఏర్పడాలని ప్లానింగ్ కమీషన్‌కు నందికొండ ప్రాజెక్టు మహాసభ విజ్ఞప్తి

(స్వకీయ విలేఖరి)

గుంటూరు, అక్టోబరు 12: కృష్ణా నదీజలాల సంపూర్ణ సద్వినియోగంకోసం 'కృష్ణా రివర్ వాలీ అథారిటీ' నొకదానిని నెలకొల్పవలెనని ప్లానింగ్ కమిషన్‌నూ, కేంద్ర ప్రభుత్వమునూ కోరుతూ నిన్ననిక్కడ జరిగిన నందికొండ ప్రాజెక్టు మహాసభలో తీర్మానించారు.

ఈ మహాసభకు పాములపాటి వెంకటకృష్ణయ్యచౌదరిగారు అధ్యక్షత వహించి, అధిక ప్రయోజనకరము, ఆచరణయోగ్యము, సులభసాధ్యము అయిన నందికొండ ప్రాజెక్టుకోసం ఆంధ్రులు నిర్విరామ కృషి చేయాలన్నారు ప్రాజెక్టు కమిటీ కార్యదర్శి సుంకరశుల్లయ్యగారు ఈ ప్

రాజస్థాన్ రాజకీయాలు

ప్రతిపక్ష సవాల్‌కు కాంగ్రెస్ సంసిద్ధత

జయపూర్, అక్టోబరు 13: రాజస్థాన్ కాంగ్రెసు ప్రభుత్వంమీద ప్రతిపక్షంవారైన సంయుక్త దళంవారు తీసుకు రాదలచుకొన్న అవిశ్వాస తీర్మానాన్ని తాము ఓడించగలమన్న ధైర్యాన్ని శాసనసభ కాంగ్రెసుపక్షం వారు ప్రదర్శిస్తున్నారు. ఈ మధ్యనే ఈ పార్టీనుంచి బహిష్కరించబడిన మిశ్రా, అతనితోపాటు ఇతరులు ఇప్పటికే ఎనిమిదిమంది తిప్పకొని, అవతలిపార్టీలో చేరారు.

మొన్నటివరకు ముఖ్యమంత్రిగా వున్న కిరిత్కార్ లాల్ పరీవాల్, ప్రస్తుతం ముఖ్యమంత్రి శ్రీ జయసుఖాడియా ల్ వ్యాస్ ఈ ఇద్దరు నాయకులు ఢిల్లీకి వెళ్ళి, కాంగ్రెస్ అధ్యక్షుడు నెహ్రూతో సమాలోచనలు జరిపి నేడే జయపూర్‌కు తిరిగి వచ్చారు. ప్రతిపక్షంవారి సవాలును మేము అంగీకరిస్తున్నాం. అయితే ఇందులో పం ఏ వ్యక్తితోగాని, ఏవర్గంతోగాని రాజీ అంటూ చేసుకోవడం జరగదు. కాంగ్రెస్ సిద్ధాంతాలు, కాంగ్రెస్ కార్యక్రమాలు ఇవే ఆధారంగా మేము ఈ తీర్మానాన్ని ఎదుర్కొంటాం అని వీరిద్దరు తమ అనుచరులకు చెలియ చెప్పినట్లు తెలుస్తున్నది. దీనిని బట్టి శాసనసభలో స్వతంత్రులుగా వుండబోతున్న 12 మంది సభ్యులు వీరిని బలపరచగలరన్న భావం ఇప్పటి అభిజ్ఞులలో బలపడుతున్నది.

న్యూయార్కుకు శ్రీమతి విజయలక్ష్మి చేరిక

న్యూయార్కు, అక్టోబరు 13: విశ్వరాజ్య సమితిలో భారత ప్రతినిధివర్గ నాయకురాలు శ్రీమతి విజయలక్ష్మి పండిట్ పారిస్ నుంచి ఈనేల విమానం మీద న్యూయార్కు వచ్చింది.

న్యూయార్క్ విమానాశ్రయంలో అమెరికా భారతీయ కౌన్సిల్ జనరలూ, తక్కిన భారతీయ ప్రతినిధివర్గ సభ్యులూ స్వాగతమిచ్చారు.

కొరియాలో యుద్ధవిరమణ ఒడంబడికను సాధించడానికి అమెరికా, భారతప్రభుత్వంయొక్క తోడ్పాటును అర్థించినట్లు ఇటీవలపుట్టిన వదంతులను గూర్చి ఆమె వ్యాఖ్యానించి నిరాకరించింది. లేపు మంగళవారం కాదు ప్రారంభం కానున్న జనరల్ అసెంబ్లీ సమావేశంలో చర్చకురాగల అన్ని అంశాలలోకీ యీ కొరియా వ్యవహారమే ప్రధానతనుమైనదని ఇండియా భావిస్తున్నదా? అని అడిగితే, చర్చకువచ్చే అన్ని అంశాలలో యిది ఒకటి అని ఆమె జవాబిచ్చింది. "భారత ప్రతినిధివర్గం ప్రతిఅంశాన్ని గురించిన చర్చలోను పాల్గొంటుంది. అన్నిటికీ తనకు ఉత్తమమనితోచిన పరిష్కార మార్గాన్ని సూచిస్తుంది. నా పట్ల ఎంతో ఆదరానురాగాలను ప్రదర్శించిన అమెరికన్ ప్రజలను, పునర్దర్శనం చేసుకోనే అవకాశం నాకీ తూపేణ ఇప్పుడు మళ్ళీకల్గినందుకు నేను ఎంతో సంతోషిస్తున్నాను."

2 కోట్ల డాలర్ల కెనడా గోధుమ కొనుగోలు

విన్నిపెగ్, అక్టోబర్ 13: 2 కోట్ల డాలర్ల విలువగల కెనడా గోధుమల కొనుగోలు భారతప్రతినిధి ఒకరు ఇక్కడ త్వరలోనే ఒక ఒప్పందం చేసుకో బోతున్నట్లు తెలుస్తున్నదని విన్నిపెగ్ పత్రిక 'ఫ్రీప్రెస్' నేడు వెల్లడించింది.

ఇతర మార్గాలద్వారా కాశ్మీర్ సమస్యాపరిష్కారం

లీగ్ కౌన్సిలులో నజీముద్దీన్ ప్రసక్తి: కార్యవర్గంలో ప్రాతినిధ్యంపై వివాదాలు

ఢాక్కా, అక్టోబరు 13: ఇన్నటి సమావేశమైన ముస్లిం లీగు కౌన్సిల్ రెండోరోజు సభలో మాట్లాడుతూ పాకిస్తాన్ ప్రధానమంత్రి జనాబ్ నజీముద్దీన్ కాశ్మీర్ సమస్యను గూర్చి కొంత ప్రసంగించారు. కాశ్మీర్ సమస్యను సమితి శాంతియుతమైన మార్గాలద్వారా పరిష్కరించ లేకపోయింది. అందువల్ల మనం ఇతర మార్గాలను గూర్చి ఆలోచించవలసి వస్తున్నది. అని ఆయన అన్నారు.

అయితే ఇందులో నిరుత్సాహ పడవలసిన విషయం ఏమీ లేదని కూడా అయన ఈ లీగ్ కౌన్సిల్ సభ్యులకు హామీ ఇచ్చారు. కాశ్మీర్ ప్రజలకు స్వయం నిర్ణయాధికారాన్ని సమకూర్చడానికి పాకిస్తాన్ కంకణం కట్టుకుని వుంది. కాశ్మీర్ భవిష్యత్తు ఏమిటో కాశ్మీర్ లే స్వతంత్రంగా నిష్పాక్షికమైన ఇనవాక్యంద్వారా నిర్ధారించుకోవాలి. అందుకోసం అవసరమైన అన్ని మార్గాలను మనం అనుసరిస్తాం. సమితిద్వారా శాంతిద్వారా శాంతియుతమైన పరిష్కారానికి ప్రయత్నం చేస్తాం. అది అసాధ్యం అవుతుంది. మనకు అనుసరించి, ఈ సమస్య పరిష్కారం అయ్యేటట్లు చూస్తాం. ఏమైనా సరే_జయం అంటూ అయన వారికి నివేదించారు.

ఈ సభలో చాలామంది కాశ్మీర్ సమస్యనుగూర్చి మాట్లాడారు. సమితి అసమర్థం అయిపోయిందని దాన్ని విమర్శించారు. పాకిస్తాన్ తన బలాన్ని సమీకరించుకొని కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి పూనుకోవాలని వీరు ఉద్ఘాటించారు.

పర్షియా నూనె సమస్య కాశ్మీర్ వ్యవహారం మొదలైన విషయాలను గూర్చి ఈ సభలో కొన్ని తీర్మానాలు జరిగాయి. పర్షియా నూనెను కొనాలని, అందుకు బ్రిటన్ అడ్డుపడితే, కామన్ వెల్తులోంచి తొలగాలని ఇందులో ఒక తీర్మానంలో స్పష్టం చేయబడింది.

లీగ్ కౌన్సిల్‌లో తూర్పు పాకిస్తాన్ ప్రతినిధులకు పశ్చిమ పాకిస్తాన్ కోటా కు పెంచడాన్ని గూర్చి, సింధుకు ఎక్కువ ప్రాతినిధ్యం ఇవ్వకపోవడాన్ని గూర్చి వివాదాలు కలిగాయి. సింధు ప్రాతినిధ్యాన్ని గూర్చి ఖురోషెచ్చిన తీర్మానాన్ని లీగ్ కౌన్సిల్ ఓడించింది. పోతే లీగ్ అధ్యక్షుడు, కార్యవర్గసభ్యులు ఉద్యోగకాలాన్ని ఈ కౌన్సిల్ శిసంవత్సరాలకు నియమించింది. ప్రాథమిక సభ్యత్వం రుసుం రెండు అణాలుగా ఏర్పాటు చేసింది. ఈ లీగు కార్యవర్గంలో పశ్చిమ పాకిస్తాన్ కోటా పేరకు తూర్పు పాకిస్తాన్ కోటా పెంచబడింది.

యుద్ధ తంత్రం

వాషింగ్టన్, అక్టోబరు 12: రేడియో బోధిత అస్ట్రేలియ అణ్వస్త్రాలను యుద్ధ తంత్రంలో ఎలా ఉపయోగించుకోవాలి అనేది పరిశీలించే నిమిత్తం, ఒక కొత్త సైనికశాఖ కొన్ని పటాలాలతో ఈడేవది ఏర్పాటు చేయబడినట్లు అమెరికా సైనిక కార్యాలయం నిన్న ప్రకటించింది.

బ్రిటన్‌కు పసిఫిక్ ఒప్పందంలో స్థానం

ఆస్ట్రేలియా పట్టుపట్టటం లేదట

కాన్‌బెర్రా, అక్టోబర్ 13: అంబాస్ (ఆస్ట్రేలియా, న్యూజీలాండ్, అమెరికా) పసిఫిక్ ఒప్పందంలో బ్రిటన్‌కు స్థానం ఇవ్వాలని ఆస్ట్రేలియా, న్యూజీలాండ్‌లు పట్టుపట్టటం లేదని ఇక్కడ రాజకీయ వర్గాలు చెపుతున్నాయి.

బ్రిటన్‌కి స్థానం ఇవ్వమని కోరినట్లయితే, తాను తప్పుకోవలసి వస్తుందని అమెరికా మిగిలిన ఇద్దరిని హెచ్చరించినట్లు నిన్న అధికారవర్గం ఒకటి తెలియజేసింది

పరిష్యా వ్యవహారంలో విదేశీ జోక్యం

నూత్న విదేశాంగమంత్రి హెచ్చరిక

టెహరాన్, అక్టోబరు 12: పరిష్యా ప్రభుత్వంలో విదేశాంగ మంత్రిపదవికి కొత్తగా నియమింపబడిన హుస్సేన్ ఫతేమీ పత్రికా విలేఖరులతో సంభాషిస్తూ ఇరాన్ వ్యవహారాల్లో, ఏ విదేశీ జోక్యం ఫలించబోమని, స్పష్టం చేశారు.

విదేశీ జోక్యమును నిరోధించుటకు జరిగే పోరాటాన్ని సైనికుడిగా, తాను కొనసాగించెదనని అన్నాడు.

విదేశాలలో వున్న, పరిష్యారాయబారులు, రోజువారి రిపోర్టులను, పరిష్యా ముఖ్యపట్టణానికి పంపవలసినదిగా ఆదేశించడ మయినదని, టెహరాన్‌లో, పరిష్యన్ ప్రతినిధుల సమావేశాలుఅప్పుడప్పుడు జరుగుటకు నిర్ణయించడమైనది. హుస్సేన్ ఫతేమీ చెప్పారు.

దగుపు నిమిత్తం ఆయాదేశాలకు వెళ్ళియున్న పరిష్యన్ విద్యార్థులలో చదువుకోసం డాక్టరులుగా వున్నవారిని బహిష్కరించవలసిందిగా ఆదేశాలలోని, పరిష్యన్ ప్రతినిధులకు, ఒక సర్క్యులర్ పంపినట్లు గూడా విదేశాంగమంత్రి వెల్లడించారు.

ఆసియా దేశాలపట్ల పర్షియా శ్రద్ధ

టెహరాన్, అక్టోబరు 12: యూరప్ దేశాలకు బదులుగా ఉన్న ఆసియా దేశాలకే పర్షియా అనుభవాలు లేని రాయబారులను పంపనిశ్చయించిందని పర్షియా కొత్త విదేశాంగమంత్రి హుస్సేన్ ఫతేమీ నేడు వెల్లడించారు. ఈ ఉద్దేశంలో పాకిస్తాన్‌లో నిపర్షియా (ప్రతినిధినీ, శ్రీలంకలోని కౌన్సిల్ జనరల్, ఇరాక్‌లోని రాయబారీ పిలిపించబడుతున్నారని అయన తెలియజేశారు.

సాత్విక నిరోధం ఆఫ్రికన్ ప్రజలలో ఐకమత్యం కలిగించింది

జోహానస్‌బర్గ్, అక్టోబరు 12. సాత్విక నిరోధోద్యమం ఆఫ్రికన్లలో ఐకమత్యానికి బాగా తోడ్పడిందని ట్రాన్స్‌వాల్ జాతీయ ఆఫ్రికన్ కాంగ్రెసుకు అధ్యక్షుడు పహింబిన పాస్టర్ తాంత్సీ అన్నారు. ఈ కాంగ్రెసు శుక్రవారంనాడు ప్రిటోరియాలో ప్రారంభిమైంది. దర్బనీయూంలాలో ప్రధాన మైనది కాసనోల్లంఘనోద్యమం. యూరోపియన్లు కానివారిలో ఈనాడున్నంత ఐకమత్యం ఇదివరకెన్నడూ లేదని కూడా తాంత్సీ అన్నారు.

కాంగ్రెసు ప్రారంభానికి ముందు సుమారు 100 మంది ఆఫ్రికన్ స్త్రీపురుషులు 'పాతిత్ర్యే పోరాటం' పతాకాలు పుచ్చుకొని ఆఫ్రికా జాతీయ గీతం పాడుతూ, ఆఫ్రికా ఆఫ్రికన్లకు యిచ్చివేయాలని నినాదాలు చేస్తూ నగరవీధులలో పూరేగారు.

అమెరికా అధ్యక్ష ఎన్నికలు: ట్రూమన్ ప్రచారం సంపూర్తి

న్యూయార్కు, అక్టోబర్ 12: అమెరికా అధ్యక్ష ఎన్నికల సందర్భంలో ట్రూమన్ ప్రచార పర్యటన పూర్తి అయింది. రాత్రి క్రిస్టాఫర్ కొలంబస్ జన్మోత్సవ సందర్భంలో రిపబ్లికన్ పార్టీ అధ్యర్థి ఐసెన్‌హోవర్‌ను విమర్శిస్తూ అయన కడపటి ప్రసంగం చేశాడు. ఐసెన్‌హోవర్ 'నవీన ఒంటెద్దు తత్వపు' అభ్యర్థి అనీ 'నేను కూడా' అనే విధానం మనికనీ ట్రూమన్ అన్నాడు.

భారతరాయబారి మెనన్‌కు మాస్కోలో స్వాగతము

మాస్కో, అక్టోబరు 12: భారత రాయబారి శ్రీ వి. పి. ఎస్. మెనన్ స్టాలిన్‌గ్రాడ్ నుంచి నేడు రెడ్‌ఆర్మీ ఎక్స్‌ప్రెస్‌లో యిక్కడికి వచ్చారు. రష్యా ప్రభుత్వ ప్రోటోకాల్ అధికారి శ్రీ కులాబెంకోవ్ వారికి పోనియట్ విదేశాంగ కార్యాలయంలో స్వాగతం చెప్పారు. భారత రాయబారవర్గ కార్యాలయోద్యోగులు రాయబారవర్గ సలహాదారయిన మంత్రి శ్రీ దంతేవీర్ పురస్సరంగా రాయబారికి స్వాగతం చెప్పారు.

ఇరిగవరం హైస్కూలు భవన నిర్మాణం

గ్రామస్థులస్వయం కృషిఫలితం

తణుకు తాలూకా యిరగవరం గ్రామం నీడ్రగ్రామమైనప్పటికీ, గ్రామస్థులు తలకొక్క పుండా చేసుకొని స్వయం కృషివల్ల 70 వేల రూ. ల వ్యయం విశాలమైనదానంలో హైస్కూలు భవనాన్ని నిర్మించుకున్నారు. ఈ భవన ప్రవేశమహోత్సవమునకు శ్రీమాన్ రాజగోపాలాచారిగారిని ఆహ్వానించవలెనని గ్రామస్థులు సంకల్పించారు. భవన నిర్మాణకార్యక్రమ నిర్వహణకు ముఖ్యము గా నుండు ఆరేటు రంగనాయకులు తంగిరాల వెంకట కృష్ణ సోమయాజి, ప్రధానోపాధ్యాయులు ఎస్. పి. శంకరంగారు, గ్రామస్థుల పరస్పర సహకారానికి యీభవనం ప్రత్యేక నిదర్శనము.

సాధారణాధిక నేరమునకు 100/-లు జరిమానా

కాళహస్తి, అక్టోబరు 10: బట్టీపెట్టి సారా తయారుచేసిన నేరమునకు పాపారాయుడు, గురువారెడ్డి, బంగార్రెడ్డి అను యిరువురికి, స్పెషలరీ సబ్ మేజిస్ట్రేటు వారి 100/-లు జరిమానా విధించారు.

యీ కేసు దాఖలు చేసినది వదమాంపేట పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు.

మైకేల్ స్కాట్‌కు అమెరికా 'విసా' ఇచ్చినందుకు దక్షిణాఫ్రికా ఆర్థిక మంత్రి తీవ్ర మనస్తాపం

వాషింగ్టన్, అక్టోబరు 12: రెవరెండు మైకేల్ స్కాట్‌కు సమితి సమావేశానికి హాజరు అవడానికిగాను అమెరికా ప్రభుత్వం 'విసా'ను ఇచ్చినందునుగాను దక్షిణాఫ్రికా ఆర్థిక వ్యవహారాలమంత్రి ఎరిక్‌లో విమర్శించి, అందువల్ల దక్షిణాఫ్రికా ప్రభుత్వం ఎత్తులు పాలా భగ్నం అయిపోయినట్లు వాపోయారు.

కమ్యూనిజాన్ని ఎదుర్కోవడం కోసం అమెరికా సాగిస్తున్న పోరాటంలో దక్షిణ ప్రభుత్వం అమెరికా ప్రభుత్వానికి సహాయం చేస్తున్నది. రెవరెండు మైకేల్ స్కాట్ కమ్యూనిస్టు పార్టీ తాలూకువాడని మేము అమెరికాకు చెప్పివున్నాం. అయినా వారు ఈయనకు ఈ విసాను ఇచ్చారు. ఇది ప్రమాదకరం అంటూ అయన ఒక ఉపన్యాసం ఇచ్చారు.

అమెరికాప్రభుత్వం రెవరెండు స్కాట్‌కు సమితి జరిగినంతకాలం అమెరికాలో వుండేందుకు ఈ విసాను ఇచ్చారు. అయితే యునైటెడ్ నేషన్స్ ప్రాంతాన్ని విడిచిపోరాదని నియమాన్ని విధించారు. ఇప్పుడు అమెరికాకు ఇవ్వడాన్ని గూర్చి పునరాలోచన చెయ్యాలని ఈ ఎరిక్‌లో తన ఈ ఉపన్యాసంలో అమెరికాను అర్థించారు.

దక్షిణాఫ్రికా ప్రభుత్వం ట్రాన్స్‌వాల్ ఇండియన్ కాంగ్రెసు కార్యదర్శి యూసఫ్ దభాలియాను, హిందూస్తాన్ టైమ్సు విలేఖరి అలెక్స్ రిగ్బ్నను అరెస్టు చేసారు. రీగ్బ్నను యూరోపియను. వీరిని ఎందుకుఅరెస్టు చేసింది పోలీసులు చెప్పడం లేదు. 50 పౌనుల బెయిలుమీద వీరిని వదిలిపెట్టారు.

వలసదార్ల రెసిస్టెన్సు మూలం గూటర్ మారిట్జ్‌బర్గ్ బిస్కట్టు ఫాక్టరీలో పనిచేస్తున్న భారతీయులైనవారందరకు ఉద్యోగాలు పూడిపోతున్నాయి. ఈ ఫ్యాక్టరీని ఇప్పటి ఇప్పటినుండి ట్రాన్స్‌వాల్ రాష్ట్రంలో స్పింగ్స్‌కు మారుస్తున్నారు. ఆఫ్రికన్‌లు, ఇతర రంగుజాతులవారు అయితే అచ్చటికివెళ్లి పనిచేయవచ్చునుగాని, ఈ రెసిస్టెన్సు ప్రకారం ఇండియన్‌లు అచ్చటికి పోరాదు. ఇప్పటి కొన్ని తరాలు గా వీరు ఈ ఫ్యాక్టరీలో పనిచేస్తున్నారు. ఇప్పుడు ఈ పనిజరిగినందుకు వీరి తాలూకు యూనియన్‌వారు ఆంతరంగిక శాఖామంత్రి డాంకెల్‌కు తమ అధిక్షేపణను పంపదలచుకున్నారు.

నేపాల్ అభివృద్ధిపట్ల భారత ప్రభుత్వశ్రద్ధకు మహారాజాకృతజ్ఞత

కొత్త రాయబారి గోఖ్లే యోగ్యతాపత్ర సమర్పణ

ఖట్మండు, అక్టోబరు 12: ఖట్మండులోని భారత రాయబారి శ్రీ గోఖ్లేగారు నేడు పాత రాజప్రాసాదంలో జరిగిన ఉత్సవంలో తన అధికారాల పత్రమును రాజా త్రిభువన వీరవిక్రమునికి సమర్పిస్తూ నేపాలుపట్ల భారతదేశ సహృద్భావమును వల్లడించారు. నేపాలులో పరిణతి నొందుతున్న రాజకీయ, సాంఘిక, ఆర్థిక వ్యవస్థ పురోగుల ద్రఢీకరణకై నేపాల ప్రజలు చేస్తున్న కృషిలో భారతదేశ శ్రద్ధాసక్తులను, పొగుడుతూ ఉద్ఘాటించారు.

"నేపాలు స్వతంత్రముగాను, బలీయంగాను, సౌభాగ్యవంతంగాను వుండాలని భారత ప్రభుత్వాను, భారత ప్రజలు గాఢంగా వాంఛిస్తున్నారు. పన ఉభయ దేశాలు చేసుకొన్న మిత్రత్వసంధి, నేపాలు సైనికులకు భారత సైనికాధికారులు యిస్తున్న శిక్షణము, నేపాలులో రాజకీయ మార్గాలను అభివృద్ధిచేయడానికి భారతదేశం చేస్తున్న సహాయము యిందుకు నిదర్శనాలు. భారత ప్రజలయొక్కయు, భారత ప్రభుత్వము యొక్కయు శుభాభినందనలను, శుభాకాంక్షలను నేను మీకు అందజేస్తున్నాను.

"సైనికరంగాన మీ దేశము, మీ దేశము మహోన్నతములయిన హిమాలయ పర్వతశ్రేణుల రక్షణలో వున్నాయి. అహర్నిశలు మీ దేశానికి మీ దేశానికి మధ్య దూరప్రదేశాలున్న బైజ్ఞానిక ఆర్థిక బంధాలు, మిత్రబంధాలు యేర్పడి వున్నాయి. ఉత్సాహకరముగా మీ నాయకత్వము క్రింద ప్రజాప్రభుత్వ స్థాపనకై జరిగిన కృషిలో భారతీయులకు, తమ స్వాతంత్ర్య పోరాటస్మృతులు యింకను స్మృతిపథంలో మెదులుతూ వున్న భారతీయులకు గాఢమైన శ్రద్ధాసక్తులు పొసుగుభూతి వుండడం సహజమే.

"నేపాలు ఆర్థికాభివృద్ధికి తాము చేయదగిన సహాయమంతా చేయ భారతీయులు సిద్ధంగా వున్నారు." అని శ్రీ గోఖ్లేగారు రాజా త్రిభువన వీరవిక్రమునికి తెలియజేశారు.

మహారాజా కృతజ్ఞత

రాజా త్రిభువన వీరవిక్రముడుసమాధాన పూర్వకమైన సందేశమిస్తూ ఇలా అన్నాడు: "నేపాలు అభివృద్ధిలో భారతదేశానికి శ్రద్ధాసక్తులు పొసుగుభూతి వున్నాయని, సాధ్యమైనంత సహాయం చేయ భారతదేశం సిద్ధంగా వున్నదని తెలుసుకోడం మాకు సంతోషం కలిగిస్తున్నది. నేపాలుకు భారతదేశం చేసిన సహాయానికి కృతజ్ఞుడను. భారతప్రజలకు, భారత ప్రభుత్వానికి యిందు యాలము శుభాకాంక్షలను అందజేస్తున్నాను."

మార్కాపురం తాలూకాలో గ్రామపరిస్థితులు

మార్కాపురం, అక్టోబర్ 11: ఈ తాలూకా కాంగ్రెసుసంఘ కార్యదర్శి ఎక్కలి రామయ్యగారు, తాలూకాపరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉన్నదని, గత సంవత్సరం ఎక్కడో కొన్ని గ్రామాలు మబ్బుతింటే, యీ సంవత్సరం తాలూకా యావత్తు మెబ్బుతిన్నదని ప్రభుత్వం, ప్రజల దుస్థితి గమనించి, ప్రత్యేక శ్రద్ధ వహించుట అవసరమని విజ్ఞప్తి చేస్తున్నారు.

ఇటీవల మార్కాపురం, యిర్రగొండ గ్రామాలలో వర్షం కురిసిందిగాని, అది ఆ గ్రామాల చుట్టుపట్ల 1 మైలు దూరంలోమాత్రమే కురియుట చేత పంట పొలాలకు ఉపయోగపడలేదని, చెనుక సాగుచేసిన పొలాలలో చేసిన కొర్ర, జొన్న, పత్తి వగైరా పైరులు ఎండిపోయినవని, కౌబట్టివర్షం కురిసిందిగదా అని అధికారులు ఉదాసీనం చూపవలదని యీయన విజ్ఞప్తి చేస్తున్నారు. "ప్రస్తుత క్షామపరిస్థితుల్లో, రామకృష్ణమిషన్‌వంటి ధార్మిక సంస్థల సహాయం, ప్రజల పేక్షిస్తున్నారు. జిల్లా క్షామనివారణ కమిటీవారు, రాష్ట్ర క్షామనివారణ కమిటీవారు, యీ తాలూకాకు కేటాయించిన ధనము యిచ్చి, సకాలంలో తగు సహాయం చేయవలెను" అని వీరుకోరుతున్నారు.

సోమల పాఠశాల భవన ప్రారంభోత్సవం

పుంగనూరు, అక్టోబరు 10: సోమలలో ఆ గ్రామస్థుల విరాళంతో కట్టిన ప్రాథమిక పాఠశాల భవన ప్రారంభోత్సవం బాపూజీ జన్మదినంనాడు జరిగింది. ఆ సందర్భము సభకు జి. భాస్కరరావు పాయుడుగారు అధ్యక్షత వహించారు. ఇ. మునిరత్నం శిర్మగారి ప్రార్థనానంతరం భవన నిర్మాణ సంధ్యక్షుడు బి. సిద్దముల్లశెట్టిగారు ఈ కరువు రోజులలో భవన నిర్మాణానికి విరాళాలిచ్చి తోడ్పడిన జాతులు పేర్లు తెలిపి కృతజ్ఞత చెల్లించారు. బి. కృష్ణమూర్తి (ఎం. ఎల్. ఎ) డాక్టర్ ఎస్. శేషాచార్యులుగార్లు దాతలను, భవనమును ఉచితంగా నిర్మించిన కార్మికులను అభినందించారు. బి. పాంబయ్యశెట్టిగారు ప్రభృతులు ఉపన్యసించారు. కార్యదర్శి ఎల్. ఎల్. సుబ్బరాయుని వేదిక సమర్పించారు. పలమనేరు రెంజి సీనియర్ ఇన్‌స్పెక్టర్ గారు ప్రారంభోత్సవం జరిపారు. పిల్లలకు పప్పు బెల్లాలు పంచిపెట్టారు.

రష్యన్ కమ్యూనిస్టు పార్టీ మహాసభ

మాస్కో, సెప్టెంబరు 12: రష్యన్ కమ్యూనిస్టుపార్టీ నిన్నటి సమావేశంలో పార్టీ నిబంధనావళిక ప్రతిపాదించబడిన సవరణలను గురించి చర్చించింది. ఈ సవరణలకు సభ్యులు ప్రతిపాదించిన ప్రతి సవరణలను మార్పు చేర్పులను పరిశీలించేందుకు ఒక కమిటీ నియమించబడింది. సమావేశం తదనంతరం పోలు బారక శాంతికి వాయిదా బడింది.

ఆయిల్ ఇంజనులు

వాడేవారికి!

హెచ్.టి.సి., యూనివర్సల్ డ్యూయల్ట్. సైలెన్సర్, లిఫ్టర్, పౌండర్లు, రబ్బర్లు, బిస్ కాపిటల్ రాగాలకు నికరమైన విడిభాగములు లభించును.

డీలర్లులకు

ఏకో ఇంజనీరింగ్ కంపెనీ,
2, ఎర్రబాలు చెట్టివీధి,
జి. టి. మద్రాసు.

స్వల్పకాల మెడికల్ కోర్సులు

కోయంబటూరు వైద్యుల ధోరణి: మంత్రి ప్రశ్న

కోయంబటూరు, అక్టోబరు 13: అర్హతలు పూర్తిగాలల వైద్యులను తగినంత మందిని తయారుచేసే మెడికల్ కాలేజీలను స్థాపించే వరకు, స్వల్పకాల మెడికల్ కోర్సులను యేర్పరచడం ఉచితం కాదా, అని మద్రాసు ప్రభుత్వ ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ పి. పెట్టిగారు నిన్న కోయంబటూరు మెడికల్ అసోసియేషన్ వారిని ప్రశ్నించారు.

ఈ వైద్య సంఘం మంత్రికి విజ్ఞప్తి సమర్పిస్తూ స్వల్పకాల మెడికల్ కోర్సులను యేర్పరచే పద్ధతి అభివృద్ధి విరోధకమన్నారు. ఈపద్ధతికి స్వస్తి చెప్పాలన్నారు.

మంత్రి పెట్టిగారు సమాధానమిస్తూ యిప్పుడు గ్రామ చికిత్సాలయాల్లో పనిచేయడానికి అర్హతలు కల వైద్యులు తక్కువగా వున్నారని, ప్రభుత్వం వారికి తగినంత ద్రవ్యం లేకపోవడంవల్ల వైద్య కళాశాలలను స్థాపించ వీలులేకుండా వున్నదని అన్నారు. దీనివల్లకి వైద్యుల అభిప్రాయాలను ఈ సంఘంవారి అభిప్రాయాలను విచారించే నిర్ణయం చేస్తామని హామీ యిచ్చారు.

నేరజాతుల బిల్లు

ఒరిస్సా శాసనసభలో ప్రతిపాదించుటకు ప్రభుత్వ సంకల్పం

బరంపురం, అక్టో 11: కత మూర్తి నెలలో, యూనియన్ పార్లమెంటు చే (క్రిమినల్ ట్రైబ్సు చట్టం (నేరజాతుల చట్టం) రద్దుచేయబడిన కొరగాంగ్రా, నేరములు చేయుటలవాటుగా కలిగిన జాతులవారిని అదుపులో పెట్టుటకు, రాష్ట్రప్రభుత్వంవారు, రాబోవు శాసనసభ సమావేశంలో ఒక బిల్లు ప్రతిపాదించ దలచినట్లు తెలియవచ్చింది.

ముద్రాసు, బొంబయి, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వములు, యిలాంటి చట్టములు అమలులో పెట్టినవి.

పూర్వంనుంచీ ఉన్న క్రిమినల్ ట్రైబ్సుచట్టం రద్దవడంచే; ఒరిస్సా రాష్ట్రంలో, ఆ చట్టపరిధులనుండి విముక్తమైన దండాసికులు వారు, విజయదశమినాడు, ఉత్కళ క్షామం అవకరాలో సమావేశమై, దేవీపూజ సంతర్పణలు వగైరా చేసుకొన్నారు. (స్వ. వి.)

పిడుగుల వర్షం

పెనకమిల్లి, అక్టోబరు 11. ఈ ప్రాంతంలో నిన్న రేవు రాత్రి 9 గంటల వేళ దట్టంగా మబ్బుపట్టి, ఉరుములు మెరుపులు. పిడుగులతో 2 గంటలసేపు వానకురిసింది. మేఘగర్జన గుండెలదియ జేసే టంతభయంకరంగా ఉండడం చేత ఎక్కడా లోపలో, వీయింటిపై పిడుగుపడుతుందోనన్న భయంతో ఊళ్లో జనం పిల్లజెల్లా అంతా ఒక్కసారిగా గుంపుగా చేరి అర్థగంట సేపు గుమ్మిట్లో ప్రాణాలు పెట్టుకొని గడిపారు. ఇంతటి భయానక వర్షం కనిదిని ఎరుగమని ఊళ్ళో వాళ్ళు అంటున్నారు.

ఈ ఊరిలో ఒక తాటిచెట్టు మీద పిడుగుపడి, తొడి మొవ్వు వంగిపోయింది. గుడ్డవల్లేటి పొలంలో మెరక దిబ్బమీద పిడుగుపడి గోనులు మాడిపోయాయి. దోకిపర్రులో, ఒక యింటి కిటికీ ప్రక్కగా పిడుగు పడుటచే కిటికీలోని పుస్తకాలన్నీ మాడిపోయినవి. (స్వ. వి)

మద్రాసు స్మాల్ కాజీ కోర్టు

దావా నం. 5886/1952.

వాది: సేత్ బెహరీలాల్ హీరాభగవాన్ సింగ్.

ప్రతివాది: [illegible] రూ. 446/- [illegible] 8-వ కోర్టులో 20-10-52 [illegible] గంటలకు విచారణకు వాయిదా చేయబడినది యున్నది. [illegible] అడ్వకేటు.

మదనకామేశ్వరలేహ్యం

ఇది మేహములు, వీర్యక్షీణత, విస్రుతువ, అల్పనష్టము, అతిమూత్రము, మొదలగు వాటిని అణచివేసి, మంచి బలమును వీర్యపుష్టత్వమును కలిగించుటలో అద్భుతమైనది 2 డబ్బీలు దరము, 20 తులముల డబ్బీ రు 2. పోస్టేజి ప్రత్యేకము

పి సి ఏ లండి కంపెనీ,
అయుర్వేద వైద్యశాల, పెరవలి.
(నెల్లూరుజిల్లా)

బి.ఓ.ఏ.సి ప్రకటిస్తున్న

మరొక కామెట్

జెట్ లైనర్ సర్వీసు

—లండన్
—ఇండియా
—సింగపూర్

ప్రారంభం—అక్టోబరు 1952 నుండి.



మీరు బయలుదేరువేళ: కలకత్తానుండి 17-15 గం.
లేక ఢిల్లీనుండి 21-05 గం.
మీరు లండన్ చేరువేళ: 12-50 గం.

కలకత్తానుండి బాంగ్కాక్ 2-40 గంటలలో
కలకత్తానుండి సింగపూర్‌కు 6-25 గంటలలో

FLY BY B.O.A.C

బి. ఓ. ఏ. సి. లో ప్రయాణం చేయండి.

బ్రిటిష్ ఓవర్‌సీస్ ఏర్‌వేస్ కార్పొరేషన్



బుద్ధిమంతుడు! అతడు నిత్యం స్వంత క్షౌరానికి వాడునవి

సెవెన్ ఓ'క్లాక్
స్లాటెడ్ బ్లేడ్లు

తక్కువగా కొరం చేసుకు ఉండడం అత్యున్నతిపథం కొక్కుతున్న వారి అనుభవం. దీనికోసం నిత్యం మీకు మంగలి కావలసివస్తే అర్థ అదికాస్తై పోతుంది.

అద్భుతశక్తి సెవెన్ ఓ'క్లాక్ బ్లేడ్లతో నిత్యం మీరు అతి సౌకర్యంగా, ఎంతో తక్కువగా స్వంతంగా కొరం చేసుకోవచ్చు. సెవెన్ ఓ'క్లాక్ బ్లేడ్లు అతనిపు పదునుగలవి, అవి మిక్కిలి శుభ్రకరంగా కొరం చేస్తాయి, దీర్ఘకాలం మన్నిక గలవి, చౌకగా దొరకు పొదుపైనవి

అత్యున్నతి పథం కొక్కుతున్నట్టి, అతర్జడియమైన మొత్తవర్షపు గలవారి జేబులో చేరండి! నిత్యం మీరు స్వయంగా సెవెన్ ఓ'క్లాక్ బ్లేడ్లతో కొరం చేసుకొండి!

7 o'clock

సెవెన్ ఓ'క్లాక్ స్లాటెడ్ బ్లేడ్లు
10 బ్లేడ్ల ప్యాకెట్
వెల 1 రూపాయ.

నవ వికసిత పుష్పం వలె తాజాగా, మనోహరంగా ఉండండి...



హమాం

రేడియో

బుధవారం, అక్టోబరు 15

విజయ వాణి

ఉ॥ 7 తెలుగున వార్తలు 7-15 మద్రాసు (బి) వలె 7-30 మద్రాసు వలె 8 ఆంగ్లమున వార్తలు.

మ॥ మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు 1 మద్రాసు (బి) వలె 1-30 మద్రాసు (ఎ) వలె 1-40 హిందీలో వా॥ 1-50 తెలుగున వా॥ 2 మద్రాసు (బి) వలె 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు.

5-50 కాకాని వెంకటసుబ్బరాయ శర్మ: వీణ 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణం, 6-15 సంగీతశిక్షణ 6-30 గ్రామస్థుల కార్యక్రమం 7 తెలుగున వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమం .7-30 కల్పలత (రి) 7-45 ఆంధ్ర దేశంలో సైనికవ్యాప్తి (ప్రసంగం) 8-0 మద్రాసు వలె 8-30 పురాణం పురుషోత్తమ శాస్త్రి 9-0 ఆంగ్లమున వార్తలు 9-15 ఇల్యాస్ ఖాన్ సితార్.

మద్రాసు (ఎ)

ఉ॥ 7-0 స్వాగతం 7-15 తమిళమున వార్తలు 7-30 ఎమ్. రంగారావు వీణ 8-0 ఆంగ్లమున వార్తలు.

మధ్యాహ్నం 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు 1 మహిళా మండలి (తమిళం) 1-30 గీతామంజరి (రి) 1-40 హిందీలో వా॥ 1-50 గానమంజరి (రి) 2 తమిళమున వా॥ 2-10 మద్రాసు (బి) వలె; 2-15 ఉన్నతపాఠశాలా విద్యార్థులకు (తమిళం) 4-30 పాశ్చాత్య సంగీతం (రి) పా 5-30 ప్రభల సత్యనారాయణ పాడంగి; 6 ఆంగ్లమున వా॥ 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణం (ఆంగ్లం) 6-20 మీనాక్షి రామకృష్ణన్; 7 నవావర్త కృతి 7-15 తమిళమున వా॥ 7-30 జంత్రపుష్పేశవము; 7-45 పట్టుచ్చు పడికళ్ (ద్రౌపది కారం; తాయుమానవర్ (పాటలు) 8-30 రంగనాయకి (గాత్రం) 9 ఆంగ్లమున వా॥ 9-15 హిందూస్థానీ సంగీతం ఆంగ్ల ప్రసంగం; 9-35 మద్రాసు (బి) వలె;

మద్రాసు (బి)

ఉ॥ తెలుగున వా॥ 7-15 పెల్లుంగుడి శ్రీనివాసయ్యర్ (రి) 8 మద్రాసు (ఎ) వలె.

మ॥ 12 కార్మికుల కార్యక్రమం 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు, 1 గీతమాలిక (రి), 1-30 ఆంగ్లమున వార్తలు, 1-40 గీతమంజరి (రి), 1-50 తెలుగున వార్తలు, 2 గోటువాద్యము విలయ విద్వాంసుడు, 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు 4-30 మద్రాసు (ఎ) వలె, 6-30 వయోలిన్ (రి), 6-30 గ్రామస్థుల కార్యక్రమం 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 మద్రాసు ఎ వలె 7-45 విజయవాడ వలె 8 0 నీలోత్పల (సంగీత రూపకం) 8-30 మద్రాసు (ఎ) వలె 9-35 నీడ మంగళం జి. కృష్ణమూర్తి వేణువు 10-0 శాస్త్రీయ సంగీతం (రి).

హైదరాబాదు

ఉ॥ 7-0 తెలుగున వా॥ 7-15 ఎమ్. బలేశన్ గోటువాద్యం 7-45 ఖయాల్ రామకలీ 8-0 ఆంగ్లమున వా॥ 8-15 ఘజలే అబ్దుల్కార్ 8-30 భజన్ (రి) 9-0 ఉర్దూలో వార్తలు.

మ॥ 12-30 ఘజలే, కలీలీ (రి) 12-50 మహారాష్ట్రమున వా॥ 1-40 రామభామను (రి) 1-50 తెలుగున వార్తలు.

సా॥ 5-30 పిల్లల కార్యక్రమం 6-0 ఆంగ్లమున కార్యక్రమం 6-10 స్థానిక ప్రకటనలు 6-15 గ్రామసీమ స్త్రీల కార్యక్రమం 7 తెలుగున వార్తలు 7-15 కౌదంబరి ప్రసంగము (సంస్కృతము) 7-30 దాదాఘజల్ అబ్దుల్కార్ 7-45 కన్నడమున వా॥ 8 ఉర్దూలో వా॥ 8-15 ప్రసంగం, 8-30 కమలారాఘవన్ 9 ఆంగ్లమున వా॥ 9-15 హిందీలో వా॥ 9-30 ఎక్ దార్ (నాటిక)(ఉర్దూ)10 ఖయ్యాల్ సరస్వతీ అయ్యర్.

సాలూరు మునిసిపాలిటి

ప్రకటన

పాట ఖాయి పరచబడిన తేదీలగాయితు 31-8-1958 వరకు దినపరి మార్కెట్టు, చప్టా పైదు, కార్టు స్టాండు, జట్కా స్టాండులలో ఫీజు వసూలు చేసుకొనే హక్కు 1952-వ సం॥ అక్టోబరు నెల 20-వ తేదీ శుక్రవారము మధ్యాహ్నము 2 గంటలనుండి మునిసిపల్ ఆఫీసులో ఈ క్రింద పేర్కొంటకము చేసిన వారికే గాని, వారి తమ్ముతి పొందిన వారివల్ల గాని బహిరంగవేలం వేయబడును.

పాట షరతులు, తదితరాలు మునిసిపల్ ఆఫీసునుండి తెప్పించుకొనవచ్చును.

(సం) పి. నాగభూషణరావు,
స్పెషల్ ఆఫీసరు,
సాలూరు మునిసిపాలిటీ.

DON'T MISS

GET 15 AND 17 JEWELS WATCHES ALL INDIA RADIOS FREE BY A LITTLE EFFORT.

ASK FOR FREE CATALOGUE.

EAST INDIA WATCH COMPANY. POST BAG No 16, CALCUTTA-1

కమ్యూనిటీ ప్రాజెక్టుల కార్యకలాపాలు

కాంగ్రెసు మహాసభ సందర్భంలో వాలంటీర్ల ప్రదర్శనలు

హైదరాబాదు, అక్టోబరు 12: 58-వ కాంగ్రెసు మహాసభ సందర్భంలో ఇక్కడ ఒక 15 రోజులపాటు అఖిలభారత వాలంటీరు సమ్మేళనము జరుపబడుతుంది.

కాంగ్రెసు పథకము వచ్చేవారి కోసమై వాలంటీర్లు గోల్కొండ పరిసరాల్లోని కొన్ని ముఖ్య గ్రామాలకు వెళ్లి, కమ్యూనిటీ ప్రాజెక్టుల కార్యకలాపాలను వికేంద్రపరచే ప్రదర్శనలు ప్రత్యక్షంగా జరుపుతారు.

హైదరాబాదులో వస్తు ప్రదర్శనకు ఏర్పాట్లు

సికిందరాబాదు, అక్టోబరు 12: అఖిలభారత వస్తు ప్రదర్శన సంఘానికి సమావేశ కర్తగా నియమింపబడిన అమృతలాల్ బాబాజీభాయి గ్రాండు ట్రంకు ఎక్స్‌ప్రెసులో ఇవాళ హైదరాబాదుకు వచ్చారు.

వచ్చీ రాగానే ఆయన పరాపరి గోల్కొండకు వెళ్లి కాంగ్రెసు మహాసభాస్థలిని పరిశీలించారు. వస్తు ప్రదర్శనానికి జరుగదగిన ఏర్పాట్లను గురించి స్థానికులతో వివరంగా మాట్లాడారు.

రైలు ఇంజన్ కింద డ్రైవర్ దుర్మరణం

దోరణకల్లు స్టేషనులో జరిగిన సంఘటన

కొత్తగూడెం, అక్టోబరు 18: సెంట్రల్ రైల్వేవారి ఒక ప్రయాణీకుల రైలుడ్రైవరుగా పనిచేస్తున్న అమీరుద్దీన్ అనే ఒకతడు నిన్న ఉదయం దోరణకల్లు జంక్షనులో ఒక పైలట్ ఇంజనునుంచి కిందపడి, బలమైన వాగాయాలు తగిలి ఘటనాస్థలంగా మరి రెండుగంటలక్కల్లా మరణించాడు. పాపం, అతడు రైలుబాట దాటి ఎదురుగా అవతలికిపోతూ, అప్పుడే ఆ బాటమీద వస్తున్న పైలట్ ఇంజను ఎక్కబోయి, ప్రమాదవశాన పట్టుతప్పి దభీమని పడిపోయాడు. ఆ పడిపోవడం పడిపోవడం చివరకు అవతలే పోయాడు.

తరువాత రైల్వేపోలీసులు శవపరీక్ష యథావిధిగా జరిపి, ఆకస్మిక ప్రమాదం గానదని నిర్ధారణ చేశారు.

నల్గొండలో వయోజన శిక్షణ తరగతులు

గ్రామాలలో విద్యావ్యాప్తికి సాంఘిక సేవాసమాజ కృషి

హైదరాబాదు, అక్టోబరు 9: గ్రామాలలో విద్యావ్యాప్తికలిగించుట భారత సాంఘిక సేవాసమాజం యొక్క ముఖ్యమైన కార్యక్రమం. ఈ ఉద్దేశ్యాన్ని నెరవేర్చుటకు నల్గొండజిల్లా భారత సాంఘిక సేవా సమాజంవారు వయోజన విద్యాబోధన శిక్షణ తరగతులను నిర్వహించుటకు పూనుకొన్నారు. ఈ తరగతులలో వయోజన పాఠశాలా నిర్వహణ గురించి మాత్రమే కాక గ్రంథాలయ నిర్వహణను గురించి, హైదరాబాదు ప్రభుత్వంవారి మండల సందర్శకులను ఉపయోగించే విధానాన్ని గురించి, పల్లెలకు ఇచ్చుచున్న ప్రథమ చికిత్సను గురించి కూడ చెప్పబడుతుంది. ఈశిక్షణ తరగతుల పారధ్యం గాడిదర్ల హరిసర్వోత్తమరావుగారు వహిస్తారు. శ్రీపాతూరి నాగభూషణం, రెవరెండు సుందరం, శాతు శ్రీనివాసరావు మొదలైనవారు బోధకులుగా ఉంటారు. ఈశిక్షణ తరగతులు 15 రోజులపాటు జరుగుతాయి. వీటిలో పాల్గొనే వారికి భోజనవసతులు సమాజ పక్షాన ఉచితంగా ఏర్పాటు చేయబడుతాయి. శిక్షణకాలం పూర్తికాగానే ఈ తరగతులలో పాల్గొన్నవారికి అభినందన పత్రాలు ఇస్తారు. ఈశిక్షణ నల్గొండ జిల్లావారికి మాత్రమే ఉద్దేశింపబడింది ఈ శిక్షణ తరగతులు ఈ నెల 25 వ తేదీ నాడు ప్రారంభమవుతాయి.

బాధపడుతున్న సహచరులకు కొత్తగూడెం కార్మికులసాయం

కొత్తగూడెం అక్టోబరు 10: డిటెన్షన్‌నుంచి విడుదలై పంపత్సరంగడచిపోయినా, తిరిగి పనిలో పెట్టుకోవడానికి యజమానులకు కనికరం పుట్టక అహోరిస్తున్న యూనియన్ కార్యకర్తల అలమటింపును అయినంతవారికైనా అవడానికిగాను బిల్లీ గని పని వారు తమలో తాము రూ. 101 చొప్పున చందాలు వేసుకొని పాయం చేశారు.

సభలు-సమావేశాలు

అఖిలాంధ్ర విద్యార్థి మహాసభలు ఈ 17, 18, 19 లలో బందరులో జరుగుతాయి.

* * *

ఆంధ్ర వైద్యమండలి కార్యనిర్వాహక స్థాయి సంఘ సమావేశములు, యీ నెల 19 వ తేదీ మధ్యాహ్నం విజయవాడ గాంధీనగరంలో, డా॥ చక్రవర్తుల నరసింహా చార్యులుగారి వైద్యసేవాసదన భవనంలో జరుగునని కార్యదర్శి పెదింటి వెంకటాచార్యులుగారు తెలుపుతున్నారు.

ధాన్యం రవాణాకు ఎక్కువ సౌకర్యాలు

ధాన్యం వర్తకులసంఘ సర్వసభ్య సమావేశ సూచనలు

మదరాసు, అక్టో 13. కంట్రోళ్లు రద్దు జయప్రదం కావాలంటే ఆహార ధాన్యములు ఒకచోటనుండి మరొకచోటికి సులభంగ రవాణా అయ్యే అవకాశం వుండాలని ఆహారధాన్య వర్తకుల సర్వసభ్య సమావేశంలో సంఘ అధ్యక్షుడు శ్రీ బాలముకుందవ్యాస్ చెప్పారు. ఆహారధాన్యముల రవాణాకు ఎక్కువ వాగనులు బయలుదేరేయి యేయవలసిందని కూడ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను శ్రీ వ్యాస్ కోరారు.

ఏనోజు కాలోజు ధాన్యం బియ్యం ధరలను, నిల్వలను ప్రకటించాలని కూడ శ్రీ వ్యాస్ ఒక సూచన చేశారు. చెయ్యిరూరి నష్టపడల్లా సేల్సుటాక్సు విధించుటవలన వర్తకులకు చాల ఇబ్బందిగ వుందని ముఖ్యమంత్రి ఈ విషయమును పరిశీలించి ఒక చోట నే పన్ను వేయుటగురించి ఆలోచించవలసినకూడ శ్రీవ్యాస్ కోరారు. కార్పరేషన్, పోర్టుట్రస్టు, రైల్వే పలు సహకారసంఘములలో ధాన్యం వర్తకసంఘంవారికి ప్రాతినిధ్యం లభించగలదని కూడ వారు ఆశించారు. సమావేశం శ్రీ బాలముకుందవ్యాస్‌ను అధ్యక్షుడుగను, ఇస్మయిల్ నూర్ మహమ్మద్ ఎస్. కె. సటరాజన్ ఉపాధ్యక్షులుగను, యం. ఎ. తమప్పను గౌరవ కార్యదర్శిగను పోపట్ హన్సరాజ్‌ను జాయింటు కార్యదర్శిగను, చుసీలాల్‌ను గౌరవ కోశాధ్యక్షుడుగను ఎన్నుకుంది. మరో 10 మందిని కార్యవర్గ సభ్యులుగను ఎన్నుకున్నారు.

'పబ్లిక్ ప్రాసిక్యూటర్ల జీతాలు పెంచాలి'

వార్షిక సమావేశ తీర్మానాలు

మదరాసు, అక్టోబరు 13: ప్రాసిక్యూటర్లకు ఇచ్చే వార్షిక మొత్తమును రు. 1000 ల నుండి రు. 1800 లకు పెంచవలెనని హైకోర్టు లా ఉద్యోగులకు ఇస్తున్నట్లు పనిచేస్తున్న పబ్లిక్ ప్రాసిక్యూటర్లకు కూడా ఫీజు ఇవ్వాలని కోరుతూ ఇవ్వాళ ఉదయం జరిగిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ల సమావేశంలో తీర్మానములు చేశారు శ్రీ సి. వి. నరసింహారావుగారు అధ్యక్షత వహించారు.

వార్షిక సమావేశంలో చేసిన తీర్మానములను అమలుజరుపవలెనని శ్రీ కె. వంజాండయ్య (కోయంబత్తూరు పబ్లిక్ ప్రాసిక్యూటరు) ప్రభుత్వాన్ని కోరారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్లను లా ఉద్యోగులుగా చేర్చుకోవలసిందిగా కూడా వీరు కోరారు.

పబ్లిక్ ప్రాసిక్యూటర్లను ట్రావెలింగ్ రూల్సుకు సంబంధించినంతవరకు మూడవతరగతి ఉద్యోగులుగా ఎంచవలసిందిగను ఒక నౌకరును సమస్తాను ఇవ్వవలసిందని కోరుతూ కూడా తీర్మానములు చేశారు.

సంస్కృతి వికాసం: శిల్పకళ ప్రాధాన్యం

చిత్ర ప్రదర్శనంలో రాజమన్నార్‌గారి అభిభాషణ

మద్రాసు, అక్టో 18: ఏ కాలంలో గాని ఆకాలపు ప్రజాసంస్కృతి వికాసాలు ఆరోజుల్లో వెలసిన శిల్పకళా ఖండాలవల్లనే వెల్లడి కాగలవని మదరాసు హైకోర్టు ప్రధానన్యాయమూర్తి పాకాల వెంకట రాజమన్నారుగారు నిన్న పాయింట్రం మ్యూజియం పెంటి సరీహాలులో మిస్ ఆగస్టోముల్లిక్ రచించిన చిత్రాల ప్రదర్శనాన్ని ప్రారంభిస్తూ చెప్పారు. దక్షిణ భారతి చిత్రకారుల అధ్యర్యాన ఆమె రచించిన చిత్రాలు ప్రదర్శనంచేర్పాటైంది. ఈ ప్రదర్శనం ఉదయం 9 గం నుంచి రాత్రి 9 గంటలవరకు అక్టోబరు 19 వ తేదీవరకు ప్రేక్షకులకు చూడటానికి ఉంటుంది.

కార్యదర్శి ఎ. జానకిరాం గారు స్వాగత మిచ్చారు. ప్రధాన న్యాయమూర్తి ప్రదర్శనాన్ని ప్రారంభిస్తూ చిత్రి రచయిత ప్రపంచమంతా పర్యటించి చైనాలో ఆమె ప్రతిభి పరాకాష్ఠనందుకొన్నదనీ అదే విధంగా ఆమె భారతదేశంలో చిరకాలం ఉంటే ఇంకా ఉన్నతి చిత్రాలను రచించే అవకాశం ఉన్నదన్నారు. చిత్తశుద్ధి లేకుండా గొప్పతనాన్ని సాధించే వారు ఉన్నారనీ, ఈ రచయిత అట్టిది గాదనీ మంగోలియా ఎడారి దగ్గిర యూన్‌కాంగ్ గుహల్లో చిత్రాలకు, ఆమె కల్పించిన ప్రతి రూపాలు బాగా ఉన్నదన్నారు.

ప్రదర్శనంలో 70 చిత్రాలు ఉన్నవి. యూన్‌కాంగ్ గుహల్లోని బౌద్ధ చిత్రాలను తెలిపే చిత్ర రచనలు ఉన్నవి. చైనా జీవితాన్ని ఆమె అమ్యూల్ మంగా చిత్రించింది. మద్రాసు బ్రేట్ పశాస్‌ను, శాంతోం అవతల ఉంటే సముద్రాన్ని, పట వృక్షాన్ని, మవుంట్ రోడ్డులో ఉంటే దృశ్యాన్ని శ్రీరంగ పట్నాన్ని చిత్రించింది. ఈ చిత్రి రచయిత్రి మద్రాసులో ఉంటే అమెరికన్ కాన్సుల్ జనరల్ రాబర్టు టెయిలర్ గారి బంధువు. ఈమె అక్టోబరులో మద్రాసువచ్చివారి బంధువులైన ఆమె కొరకే కాన్సుల్ జనరల్ గారింట ఆ విధంగా ఉంది.

Edited Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No 7, Thambu Chetty Street, Madras.

క్రీడారంగం:

పాకిస్థాన్-నార్త్‌జోన్ క్రికెట్ డ్రా

హనీఫ్ మహ్మద్ రెండో సెంచరీ

అమృతసర్, అక్టోబర్ 12: పాకిస్థాన్, ఇండియా నార్త్ జోన్ క్రికెట్ జట్ల మధ్య మొన్న ప్రారంభమయిన మూడురోజుల పోటీ ఈవేళ డ్రా అయింది. మొదటి ఇన్నింగ్సులో పాకిస్థాన్ 319 నార్త్ జోన్ 220 పరుగులనూ, రెండవ ఇన్నింగ్సులో పాకిస్థాన్ 2 వికెట్ల నష్టానికి 241 పరుగులను చేసింది.

పాకిస్థాన్ ఆటగాళ్లలో హైదరాబాదులో విద్యార్థి అయిన హనీఫ్ మహమ్మద్ రెండవ ఇన్నింగ్సులో కూడా 109 పరుగులను సాధించి, ఒకే ఆటలో రెండు సెంచరీలను కొట్టిన పేరు పొందాడు. మొదటి ఇన్నింగ్సులో ఇతడు 121 పరుగులను చేశాడు.

పాకిస్థాన్ రెండో ఇన్నింగ్సు:- నజర్ మహమ్మద్ 88, హనీఫ్ మహమ్మద్ (అవుటు కాలేదు) 109, మహ్మద్ అహమద్ 16, అన్వర్ హుసేన్ (అవుటు కాలేదు) 65, ఎక్స్‌ట్రాలు 18, మొత్తం 2 వికెట్లకు 241. తొలిరెండు వికెట్లనూ గడ్ఖరీ తీసుకున్నాడు.

పాకిస్థాన్ జట్టులో వకర్ హుసేన్ ఆరోగ్యం సరిగా లేకపోతే ఆజే నిమిత్తం ప్రత్యేకించబడ్డ అస్ఘర్ అలీని పంపవలసిందిగా పాక్ క్రికెట్ బోర్డును కోరినట్లు పాక్ కాప్టెన్ కర్దార్ నేడు తెలియజేశారు.

16 వ తేదీన ఢిల్లీలో ప్రారంభమయే మొదటి ఇండియా - పాకిస్థాన్ టెస్ట్ క్రికెట్‌లో డి. జి. ఘడ్కర్ ఆడకపోవచ్చునని, ఇంతవరకూ క్రికెట్ బోర్డు అహ్వానాని కతడు జవాబివ్వలేదనీ తెలుస్తున్నది.

రోవర్స్‌కప్ సెమిఫైనల్సుకు హైద్రాబాద్ పోలీసు

బొంబాయి, అక్టోబరు 11: నేడు రోవర్స్‌కప్ ఫుట్ బాల్ టూర్నమెంటు క్వార్టర్ ఫైనల్సులో హైద్రాబాద్ పోలీసుజట్టు డైవమోస్ ఫుట్‌బాల్ క్లబ్ జట్టును ఓడించింది (2-0). హైదరాబాద్ తరఫున దొరైస్వామి, పాలే చెరొక గోలు చేశారు. డైవమోస్ జట్టు ఓడినప్పటికీ చాలా సామర్థ్యాన్ని చూపింది.

మద్రాసు లీగ్ ఫుట్‌బాల్

మద్రాసు, అక్టోబరు 12: మద్రాసు ఫస్ట్ డివిజన్ లీగ్ ఫుట్‌బాల్ ఈవేళ సదరన్ రైల్వే ఎథిలిటిక్ ఎసోసియేషన్ జట్టునూ (8-1), స్పోర్టింగ్ యంగ్ స్టర్స్ జట్టు పెరంబూర్ సదరన్ రైల్వేజట్టునూ (8-0) ఓడించినవి.

మద్రాసు లీగ్ క్రికెట్

ఇంతవరకూ మద్రాసులీగ్ క్రికెట్ చాంపియనులుగా ఉన్న మద్రాసు యూనివర్సిటీ జట్టు ఈ వేళ సుంగం బాకం జట్టు చేతిలో ఓడిపోయింది సుంగంబాకం జట్టు 2 పరుగుల తేడాతో మాత్రమే గెలిచింది. (124-122.)

మద్రాసు టేబుల్ టెన్నిస్

నేడు పచ్చయ్యప్ప కాలేజి హాలులో రామానుజరావు నాయుడు ఇంటర్-కాలేజి టేబుల్ టెన్నిస్ టూర్నమెంటు పూర్తిఅయింది. సింగిల్సులో సెంట్రల్ పాలిటెక్నిక్ ప్రతినిధి ఎస్. రామన్ ప్రెసిడెన్సి కాలేజి ప్రతినిధి ఎస్. రాధాకృష్ణన్‌ని ఓడించి, ట్రోఫీని గెలిచాడు. (21-17, 21-5, 21-16).

డబుల్సు ఫైనల్సులో లా కాలేజి ప్రతినిధులు పి. వి. భుజంగరావు, సుబ్రమణ్యంలు పచ్చయ్యప్ప కాలేజి ప్రతినిధులైన చోటాలాల్, బాలకృష్ణరావులను ఓడించారు. (21-17, 22-20, 18-21, 21-10).

ఇండియా నంబర్ 1 తిరువెంగడం, నంబర్ 4 వి. శివరామన్‌లు వినోదంగా ఒక ఆటఆడారు.

నేషనల్ ఫుట్‌బాల్ పోటీకి మైసూరు జట్టు

మైసూరు, అక్టోబరు 12: బెంగుళూరులో జరిగే నంతోష్ ట్రోఫీ నేషనల్ ఛాంపియన్‌షిప్ ఫుట్‌బాల్ పోటీలకు ఈ కిందిజట్టు మైసూరు రాష్ట్రాంతరపున ఎన్నికఅయింది.

మణ్యుగం (కాప్టెన్), కుప్పుస్వామి, వరదరాజ్, పొండు, అలెగ్జాండర్, జేసుదాస్, తిమ్మయ్య, అమ్ముస్వామి, జమీర్, బజ్రపేలు, రామయ్య, బాలసుబ్రమణ్యం, వరీ, వంజాండయ్య, బరపల్లా, జగన్నాథన్, వారాయణ్.

అఖిల అమెరికాఖండ టెన్నిస్ పోటీలు

మెక్సికో సిటీ, అక్టోబర్ 13: ఇక్కడ జరుగుతున్న అఖిల అమెరికాఖండ టెన్నిస్ టూర్నమెంటులో నిన్న పురుషుల సింగిల్సులో గార్డనర్ మలాయ్ (అమెరికా) స్త్రీల సింగిల్సులో పర్లీ ఫ్రెయి (అమెరికా) గెలిచి ట్రోఫీలను సంపాదించారు. మలాయ్ అమెరికన్ ప్రతినిధి అయిన ఆర్థర్ లార్సెన్‌ను ఓడించగా (7-9, 8-6, 7-5, 4-6 7-5) పర్లీ ఫ్రెయి ఆస్ట్రేలియా ప్రతినిధి థెల్మాలాంగ్‌ను ఓడించింది. (6-4, 6-4)

బొంబాయి మార్కెట్

బొంబాయి, అక్టోబరు 18: ఇవాళ స్థానిక మార్కెట్‌లో వెండిబంగారం ధరలు నిలకడగా వున్నవి.

వెండి నూరుతులాలు	రు. 175-18-0
బంగారం తులం	రు 88-7-0
పవరను	రు 61-10-0

కలకత్తా ధరలు: 175-6-0; 89-2-0; 62-4-0.

తిరువాన్కూర్ కొచ్చిన్‌లో భూమి సంస్కరణలు

భూమి గరిష్ఠప్రమాణ నిర్ణయం

ట్రివేండ్రమ్, అక్టోబరు 12: అయిదుగురు సభ్యులతో కూడిన ఏకసభ్యం బానికాని పల్లపుభూమి 80 ఎకరాలకు మించి వుండకూడదనీ, అనగా సగటున తలకొక్కంటికి పల్లపుభూమి అయితే 6 ఎకరాలు మెట్టభూమి అయితే 12 ఎకరాలకు మించి వుండకూడదని శాసించే బిల్లు ఒకటి వచ్చే శాసనసభ సమావేశంలో ప్రతిపాదించబడగలదని ఆహార శాఖ మంత్రి శ్రీ పొన్నంపల్లి గోవిందమీనన్ గారు తిరువాన్కూర్ కొచ్చిన్ కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ సమావేశంలో నిన్నను ప్రకటించారు. అయితే స్వంత పేద్యం చేయు నిధూ స్వాములను తొలగించటం భూమిని పునర్విభజించటం అన్నది ప్రస్తుతం తాము తలపెట్టలేదనీ, యీ సంస్కరణలు అమలు జరపటానికి కొంతికాలవ్యవధి అవసరమనీ ఆయన అన్నారు.

ఈ సమావేశంలో హోం శాఖా మంత్రి టి. ఎం వర్గీస్ మీద కొందరు చేసిన నిందారోపణలను గురించి గూడా చర్చజరిగింది. క్విలాన్‌లో ఒక రంపపుమిల్లులో కార్మికులు సమ్మె చేయగా, యీ వర్గీస్ గారు మిల్లుయజమానుల పక్షం నుంచి లంచంపుచ్చుకొని దానిని అణచివేసినట్లుగా ఆయన మీద ఆరోపణ చేయబడింది.

తన చరిత్ర అకళంకమైనదనీ తన ఋజువర్తనాన్ని నిశ్చయించ వలసిందనీ ఆయన సభ్యులను కోరారు. సభ్యులు ఆయన ప్రవర్తన నిర్దుష్టమైనదని తేల్చారు.

ఆస్పత్రుల వ్యాప్తికి వ్యక్తులు తోడ్పడాలి

డా॥ పట్టాభిఉద్బోధ

అనురావతి, అక్టోబరు 11: "దేశంలో వైద్యులు, నర్సుల, మంత్రసానుల సంఖ్యను అభివృద్ధి చేయాలని ఫోర్ కమిటీ చేసిన సూచనకు చాలా డబ్బు కావాలనివుంటుంది. కనుక, ప్రభుత్వం తక్షణం దానికిపూనుకోలేదు. అందువల్ల ప్రజలు వ్యక్తిగతంగా దాతృత్వంతో దీనికి పూనుకోవాలి" అని మధ్యప్రదేశ్ గవర్నర్ డా॥ పట్టాభి సీతారామయ్యగారు నేడిక్కడ మధ్యప్రదేశ్ రాష్ట్ర వైద్యమహాసభను ప్రారంభిస్తూ హెచ్చరించారు.

మధ్యప్రదేశ్‌లో అక్షరాలు జరపబోయే కార్మికుల వైద్య భీమాపథకం పెగ్గాలంటే యజమానులు సహకరించటం అవసరమని హెచ్చరించారు.

"భారతి వైద్య సంఘంలో కొందరు ఆయుర్వేదం ఒక శాస్త్రమేనా అని ప్రశ్నించారు. ఆ శాస్త్రాన్ని గురించి వారికి ఏమి తెలుసు, దానినిగురించి తీర్పులు చెప్పే అధికారం ఏమిటి అనిప్రశ్నిస్తున్నాను. ఆయుర్వేదం ఈ దేశంలో క్రీస్తుకు పూర్వం 2700 సం॥ ల నుంచీ క్రీ. శ. ఏడో శతాబ్దం వరకూ వర్ధిల్లిందని వారు తెలుసుకోవాలి. చరక సంహిత ఆరోగ్యకర్యక మయిన ఔషధ ప్రక్రియలను తెలుపుతున్నది.

ఆరోగ్యం అన్నది ఒక తత్వపు ఉనికి వంటిదికాదు. ఏవిధమయిన అసహజ తత్వాలూ లేకుండా ఉన్న తత్వరాహిత్యమే ఆరోగ్యం అనబడుతుంది. ఆ పరిస్థితి లేకుండా పోయినప్పుడే మనం ఆరోగ్యం అన్నదానిని గురించి (రోగం లేకుండా ఉండటం) మనం ఆలోచిస్తాము" అని" ఆయన వివరించారు.

సమావేశానికి డా॥ భీవపూర్‌కర్ అధ్యక్షత వహించారు. మధ్యప్రదేశ్ ఆరోగ్యమంత్రి కన్నింగారు హాజరయినారు.

చచ్చినరోగికి వైద్యుల సలహా

తిరుప్పూర్, అక్టోబర్ 12: మన ఆస్పత్రులలో కూలున్నవారి తతంగపు ధోరణి ఎంత విపరీతంగా ఉంటుందో తెలియజేసేసంఘటన ఒకటి బయట పడ్డది.

ఎం. అరుణాచలంచెట్టియార్ అనే వ్యక్తి ఒకాయన తీవ్రజ్వరంతో కోయంబత్తూరు గవర్నమెంటు ఆస్పత్రిలో జేరే నిమిత్తంవచ్చారు. కాని ఆస్పత్రేమీ జరగలేదు. ఇదివల ఆయన బంధువులకు, ఆయన ఆస్పత్రి తుదియ వ్యాధి నిపుణుడితో సంప్రదించి ఆస్పత్రిలో ప్రవేశించవలసిందని ఉత్తరం వచ్చింది.

పాపం, ఆస్పత్రి అధికారులకు అరుణాచలంగారు బాలుసు నెలల కిందనే చచ్చి స్వర్గాన ఉన్నట్లు తెలియదు!

కృష్ణానది నీటినుట్టం

విజయవాడ అక్టోబరు 11: ఈ ఉదయం 6 గంటలపుడు, కృష్ణానది. అవతలకు 5-3 అడుగులు పైగా ప్రవహిస్తోంది.

సర్వసిద్ధి తాలూకాకు హరిజన హాస్టలు

ప్రభుత్వానికి విజ్ఞప్తి

యలమంచిలి, అక్టోబర్ 10: సర్వసిద్ధి తాలూకా హరిజనసంఘ కార్యనిర్వాహకవర్గ సమావేశం, యీ 5 వ తేదీన యిక్కడ పప్పల బాపున్నాయనుగారి అధ్యక్షతన జరిగినది. వివిధ గ్రామాలనుండి 100 మంది ప్రతినిధులన్నూ, ప్రత్యేకాహ్వానంపై, డబ్బీరు సీతారామమూర్తి, తా. కేసాన్ సమితి కార్యదర్శి, జిల్లా కన్నన్నాయనుడు గారలు, సమావేశానికి హాజరైనారు.

జిల్లా హరిజన సంక్షేమసంఘ సభ్యత్వానికి, తాలూకా హరిజన సంఘాధ్యక్షుడను ఎద్దు పాండవులుగారిని ఏకగ్రీవముగా శిఫార్సుచేస్తూ, యింతకు ముందే యే కారణములచేతనైనాగాని, భూమి సేమ్‌నలు దాఖలుచేసిన వారు ఉపసంహరించుటో వలసిందిగా కోరుతూ తీర్మానం చేశారు.

ప్రభుత్వపు అజమాయిషీకిందపర్వసిద్ధి తాలూకాకు ఒక హరిజన హాస్టలు పెట్టించి, హరిజన విద్యార్థులకుసహాయపడవలసిందని, ప్రభుత్వాన్ని అర్థిస్తూ తీర్మానించారు. తాలూకాలో హరిజనులకు, మంచినీళ్లబావులు త్రవ్వించుటలోనూ ఇండ్లస్థలాలు యిప్పించుటలో జాప్యము జరుగుచున్నందుకు విచారం వెల్లడించారు. తంజావూరు జిల్లాలో అమలుజరిపిన కౌలుదారీ రక్షణ అర్థిసెన్సును, విశాఖ జిల్లాకు గూడా వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

గుంటూరుజిల్లా నూర్‌బాష్ సంఘ కార్యకర్తల సమావేశం

గుంటూరు, అక్టోబరు 10: ఈ జిల్లా నూర్‌బాష్ సంఘ కార్యకర్తల సమావేశం షేక్ ఆదం అధ్యక్షతన జరిగింది. నిర్వివాద ప్రాంతాలతో ఆంధ్రరాష్ట్ర సత్వర నిర్మాణం, నందికొండ సిద్ధేశ్వరం, పులిచింతల ప్రాజెక్టుల నిర్మాణం కోరుతూ తీర్మానాలు చేశారు. పొన్నూరు టంగుటూరు ఫీడర్ కాలువ భరులు జరుపుటకు షేక్-చినమీరా, షేక్ మీరాలను సమావేశకర్తలుగా నియమించారు. అడివిబాపిరాజు, పేపా కర్రిష్ణమూర్తి ప్రభృతి ఇంజనీర్ల అకాల మరణాలకు సంతాపం వెల్లడించారు.

మదరాసు ధరలు

మదరాసు, అక్టోబరు 13

బంగారం-వెండి వేలమర్చాన్సు 1 గంటకు నడపను 1-5 ఎక్సర్టుబొమ్మ పేర్కొనుటతోపాటు

రు. 62 8.0	పెట్టాబంగారు తులం 89.6.0
మూస బంగారు	87.6-0 వీసువెండి తులం 100-0 (కేజి) 159.0.0
వెండిపట్టీలు 1-4 1.10 6	

వేరుశెనగ: (531 పా 1-5 ఎక్సుబోస్తు గిడంగుండు పెపిడ్ - పేర్కొనుటతో సహా)

పెదవరుసు	రు 168
ఉత్తరవు వరుసు	రు. 172

వేరుశెనగగింజ ఎక్సుపెండింగ్ లో 3%

(500 పా.) కెడి రు. పిల్లరకర 3'4-331
కొబ్బరి కూడ (37½ కొబ్బరి గల అంబామార్కు రు. 30.0-0
పం ఎస్. (బ్రాండ్ కత్తు) రు. 30-0-0